
# అపూర్వ చింతామణి కథలు

ముచ్చటగొలిపే బొమ్మలతో...



వసుంధర పబ్లికేషన్స్, విజయవాడ-2

# సహస్ర శిరచ్ఛేద
# అపూర్వ చింతామణి

(ముచ్చటగొలిపే అందమైన బొమ్మలతో)

రచయిత

ద్విసహస్రాధిక రచయిత, జానపద నవలా చక్రవర్తి

## శ్రీ శీతంరాజు

వసుంధర పబ్లికేషన్స్

డో. నెం. 30-6-8/1, అనపర్తి వారి వీధి, దుర్గా అగ్రహారం,

విజయవాడ-520 002. ఫోన్ : 0866-2431834

కాపీ రైట్

వెల : 20-00

# సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి

రచయిత : **శీతంరాజు**

© ప్రకాశకులవి

లోపలి బొమ్మలు :

**V. సాయిరామ్** B.Com

ప్రకాశకులు :

**వసుంధర పబ్లికేషన్స్**

**విజయవాడ - 2**

ముద్రణ :

**స్వామి ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

26-20-6, స్వామి స్ట్రీట్,

గాంధీనగర్, విజయవాడ-3.

# సహస్ర శిరచ్ఛేద
# అపూర్వ చింతామణి

ధీమంత భూపాలుడు మరుద్వతీ నగరంను పాలిస్తున్నాడు. ఆ నగరం మణిద్వీపమునందున్నది. ఆయన ధర్మ పాలన చేస్తున్నాడు. ఆయనకు నమ్మదగిన మంత్రి భూపాలుడు. భార్య సుగుణాదేవి వారికి నమ్మదగిన వాడు విశారధుడు

ఆ రాజ దంపతులకు కొడుకులులేని చింత వేధిస్తున్నది. సంతతి కోసం దానధర్మాలు చేశారు. పుణ్యక్షేత్రాలు సందర్శించారు. ఎన్నో విధాల వ్రతాలు చేశారు. చాలా కాలానికి ఈదంపతులకు ఆడపిల్ల పుట్టింది. మగ పిల్లలు లేకపోయినా ఆడపిల్ల పుట్టినా సంతతి కలిగినందుకు ఆ దంపతులు తృప్తిచెందారు. దినదిన ప్రవర్ధమానంగా పెరుగుతోంది. ఆమె బహు చక్కనిది. ఆమెకు "చింతామణి" అనే పేరు పెట్టి పెంచుకుంటున్నారు రాజదంపతులు. అయిదేళ్ళకు ఆమెకు అతి వైభవంగా అక్షరభ్యాసంను చేశారు. చింతామణి అంతఃపురంకు ఎదురుగా వున్న ఉద్యానవనంలో ఆడుకుంటోంది. ఆమెను వారి బావలయిన సుధాకర్, ప్రభాకర్‌లు చూసి మెచ్చుకున్నారు.

అందరూ శిలా వేదికల మిదకూర్చున్నారు


తల్లి సుగుణాదేవి వచ్చింది. చిన్నగా నవ్వుతూ అందర్నీ చూపించి, "మా చింతామణి ఇద్దరూ బావల్లోను ఎవరిని చేసుకుంటుందో? ప్రభాకర్‌ని చేసుకుంటుందా ? లేక సుధాకర్‌ని చేసుకుంటుందా ? అన్నది నవ్వుతూ - ఇద్దరూ" ధీమంతునకు మేనల్లుళ్ళు అవడంతో వారిలో ఆమె ఎవరిని చేసుకున్నా తనకు అభ్యంతరం లేదని చెప్పి నవ్వాడు. సుధాకర్, ప్రభాకర్‌లూ ఇద్దరూ సమవయస్కులు వారి మధ్యన ఆరుమాసాలు తేడా మాత్రమే వుంది. ఆ ఇద్దరూ సుగుణశాలురే! అందువలన రాజు ఆ మాట అన్నాడు. ఎప్పటిదాని కోసమో ఇప్పటి నుంచీ చర్చించుకునే అవసరం లేదన్నాడు రాజు. ఆ తదుపరి అందరూ ఉద్యానవనం నుండి కలసి అంతఃపురంనకు వెళ్ళారు.

# బైరాగి వైద్యం

చింతామణి చక్కదనాల చుక్కమాత్రమే కాకుండా చదువులో ఆరితేరింది ప్రతిభావంతురాలు అయింది. ఎటువంటి మహాగ్రంథం అయినా చదివేస్తుంది. దాని అర్థం సులభంగా చెప్పేస్తుంది. యేదైనా విమర్శించి మాట్లాడడంలో మంచి శక్తి కలది! కొడుకైనా కూతురు అయినా చింతామణే అయినందుకు తండ్రి ధీమంతరాజు ఆమెకు రాజనీతి సూత్రాలు పరిపాలనా విధానాన్ని బోధించాడు. యుద్ధం చేసే పద్ధతి, ఆరహశ్యాలు కూడా నూరిపోశాడు. కత్తి పట్టడంలో నేర్పు వహించింది. చింతామణి భవిష్యత్తును గురించి కలలు కంటూ, ఆమె శక్తి సామార్థ్యాలకు ఉత్సాహభరితులుఅయ్యారు తల్లి దండ్రులు. ఆమెకు యుక్తవయస్సు వచ్చింది వరులు తమ కనుసన్నల్లోనే వున్నారు. కనుక ప్రభాకర్‌నో, సుధాకర్‌నో ఆమె ఎవర్ని కోరితే వారికిచ్చి పెళ్ళి చేయదలచారు.

ఆ రోజు చింతామణి చెలులుతో కలసి వనవిహారం చేస్తున్నది. గుబురుగా పెరిగిన పొద ప్రక్కన పూలను స్వంతంగా తుంచుతోంది. త్రాచు పాము ఎటునుండి వచ్చిందో రాకుమారి పాదంమీద కాటువేసింది! ఆ బాధను తట్టుకోలేక చింతామణి పడిపోయింది. చెలులు పరిగెత్తుటవెళ్ళి మహారాజుకు చెప్పారు. ఆయన ఆందోళన చెందుతూ మంత్రగాళ్ళను పిలిపించి చికిత్స చేయించాడు ఆమెకు. ఇసుక, మినుములూ మంత్రించి ఆ ప్రాంతం అంతటా చల్లారు. రాకుమారికి ఎన్నో మందులు వాడారు. యే మందులూ ఆమె పట్ల పనిచేయలేదు. క్రమేపి రాకుమారి నోటి వెంట నురుగు వస్తున్నది. పచ్చని ఆమె శరీరం నల్లపడింది. అవయవాలు చల్లగా మంచు ముద్దలు అయినాయి. రాజమందిరంలో అంతా దుఃఖిస్తున్నారు. ఆమెకు వైద్యం చేసిన వైద్యులు పెదవి విరిచారు. ఈ దుర్వార్త నగరం అంతటా తెల్సిపోయింది.

అదే సమయంలో మహారాజు యెవరైతే వచ్చి తనకుమార్తెను బ్రతికించుతారో వారికి తన రాజ్యంలో సగం యిస్తానని ప్రకటన చేశాడు.



సన్యాసి రాకుమార్తె చింతామణిని రక్షిస్తానని తన మాట నెరవేర్చాలని రాజ దంపతులకు చెప్పట

అదే సమయంలో రాజభటుడు ఒక సన్యాసిని వెంటబెట్టుకు వచ్చాడు. ఆ సన్యాసి రాకుమార్తెను పరిశీలించాడు. "మహారాజా పరిస్థితి చాలా వరకు విషమించి పోయింది. నేను వైద్యం చేసి ఈమె ప్రాణాలు కాపాడతాను! నేను చెప్పినట్లు చేయాలి."

అందుకు మహారాజు అంగీకరించినట్లు మాటిచ్చాడు

అనంతరం ఆ బైరాగి తనవద్దవున్న భస్మంను తీశాడు. రాకుమారి చింతామణిని ఒక గదిలో ప్రత్యేకంగా పరుండబెట్టమన్నాడు. ఆ వెంటనే ఆ పనిని చేశారు. నిప్పులని తెప్పించాడు అందరినీ బయటకి పొమ్మన్నాడు. తను అనుమతించే వరకూ ఎవ్వరూ లోనికిఅడుగుపెట్టరాదని, చింతామణిని చూడరాదని చెప్పాడు. అందరూ బయటకు వెళ్ళారు. అయితే ఇద్దరు దాసీలను మాత్రం వుండమన్నాడు! తదనంతరం తను తెచ్చిన భస్మంను నిప్పుల మీద వేశాడు. పొగదట్టంగా వచ్చింది. ఆ పొగను మరో దాసీతో పొగను వృధాచేయకుండా చింతామణికి పట్టించమన్నాడు. ఆమె అదేవిధంగా చేసింది. ఆమె సజీవురాలై లేచేవరకూ ఎవ్వరూ లోనకు రాకూడదు. ఆమెను పలకరించకూడదు అని కట్టుదిట్టం చేశాడు బైరాగి.

అర్ధరాత్రి సమయానికి చింతామణిలో చలనం కలిగింది! కాళ్ళు చేతులూ ఆడించింది. ఆ సమయంలో లోపలకు రావడానికి అనుమతినియిచ్చాడు. అది చూసి అంతా ఊపిరిపీల్చుకొని ఆనందించారు. ధీమంత భూపాలునికి శరీరం తేలికయింది.

తదనంతరం కళ్ళు తెరచి అందర్నీ చూసింది. అందరితోనూ మాట్లాడింది రాకుమారి చింతామణి. అయితే ఆమె అధికంగా నీరసించి వుంది.

బైరాగి పుణ్యమాంటూ రాకుమారి బ్రతికిందని అప్పటికప్పుడే ఆ శుభవార్త దావానంలా అందరికీ తెలిసింది. రాజదంపతులు చేతుల జోడించి బైరాగికి నమస్కరించారు. "భగవంతుడుమాదిరి తమరు వచ్చి మాకు పుత్రిక బిక్షను పెట్టారు. మీమేలు జన్మజన్మలకూ మరువలేము" అని అన్నారు ధీమంత భూపాలుడు.



"మరో గడియ గడిస్తే ఆమె మాకు దక్కేదికాదు మహానుభావా" అంది రాణి తృప్తిగా ఊపిరిపీల్చుకొని.

తదుపరి రాజు 'నేను ఆడినమాట తప్పను! మీకు అర్థరాజ్యం "యిస్తున్నాను! తీసుకోండి" అని అన్నాడు.

# సన్యాసి గుప్త యోగి

బైరాగి చిన్నగా నవ్వాడు ఆ నవ్వులో హేళన వుంది 'మహారాజా మేము సర్వసంగపరిత్యాగులం! లోకకళ్యాణం కోసం కృషి చేస్తున్నాము మాకు రాజ్యమెందులకు'? పరోపకారం ప్రతిఫలంను కోరదని, మేము చేసే మంచి పనులు ప్రజలకే పంచిపెడతాం" అన్నాడు.

"నేను మీరు చేసిన సహాయానికి మీరు చెప్పిన విధంగా మిమ్మల్ని గౌరవించాలి! రాజ్యం యిస్తానంటే వద్దంటున్నారు? మీకు ఇంకేంకావల్నో చెప్పండి! తప్పకుండా యిస్తాను" అన్నాడు ధీమంత మహారాజు.

"అయితే నేను కోరిన పనిని నువ్వు చేస్తావా?" అడిగాడు బైరాగి

'తప్పని సరిగా చేసి తీరుతా"! రాజు జవాబు యిచ్చాడు.

'మీరు చేస్తారన్న నమ్మకం మాకేమిటి?' ప్రశ్నించాడు బైరాగి.

"నా కున్న ఒక్క కుమార్తె మీదనూ ప్రమాణం చేసి చెప్తున్నాను" అన్నాడు రాజు ధీమంతుడు. అందర్నీ బయటకు పొమ్మన్నాడు! మహారాజుని మాత్రం వుండమన్నాడు. ఆ విధంగానే చేశాడు. తదుపరి యిలా అన్నాడు.

"నేను వీధుల వెంట తిరిగే బైరాగినికాదు. నన్ను గుప్తయోగి అంటారు. మాతో మీరు పరిహాసించరాదు. యిచ్చిన మాటను నెరవేర్చి తీరాలి. ఏ మాత్రం వ్యతిరేకించినా మా శాపానికి గురి అవవలసి వస్తుంది. అంతవరకూ రానీయకండి నేనొక దీక్షను పట్టియున్నాను. అది ఈ నీ నగరంలో జరుపతలచాను. నా సంకల్పం నెరవేర్చిన నీకు ఇంద్రపదవి లభించగలదు. నీ రాజ్యంలో కనకవర్షం కురియగలదు. ఒక్కమాటలో చెప్పాలంటే మరుద్వతీ నగరం మహేంద్ర నగరంగా మారిపోతుంది" అన్నాడు యోగి.

"అంతా తమ దయ! అదేదో శెలవీయండి"! అన్నాడు ధీమంతరాజు.

'మీ పట్టణానికి తూర్పుదిశగా పెద్ద భవంతిని నిర్మించాలి, చుట్టూ పెద్ద ఎత్తున గోడ నిర్మించివుంచాలి ఆ ప్రాకారంలోనే మీ కుమార్తె దీక్షా కంకణంను ధరించి ఆ భవనంలోనే వుండాలి దీక్ష ముగిసే వరకు కానీ మీ అంతఃపురానికి రాకూడదు! అంటే లోపలనే మరికొన్నివేదికలుంటాయి. ఆమెతోబాటు నమ్మదగిన మరో చలికత్తె మాత్రం వుండవచ్చును. తల్లిదండ్రులు అయిన మీరుకూడా నా అనుమతిని ముందుగా పొందనిదే లోనని రాకూడదు. కుమార్తెను చూడకూడదు. అసలు విషయమేమంటే, నేను చింతామణికి మూడు ప్రశ్నలు మాత్రం చెప్తాను. ఆ ప్రశ్నలు యేమిటని ఎవ్వరూ అడగరాదు. అయిన ప్పటికీ ఆప్రశ్నలకు ఎవ్వరైతేఖచ్చితమైన సమాధానంచెప్తారో వారినేఆమె వివాహం చేసుకోవాలి. అ ప్రశ్నలకు సమధానం చెప్తానని వచ్చి చెప్పలేని వాడు మీకు అత్యంత ఆప్తుడుగానీ,మరెవరైనాకానీ, నేను చాటునవుండి సైగచేస్తాను. ఆమె పట్టినకరవాలంతోసమాధానంచెప్పలేనివాడితలనునరికివేస్తుంది.మాట యిచ్చావు కనుక ఇందుకు సమ్మతించకపోతే నా శాపానికి గురి అవుతావు. అని చెప్పాడు గుప్తయోగి.

ధీమంతరాజు పెదవికదిల్చి మాట్లాడలేకపోయాడు. కళ్ళు మాత్రం గుప్తయోగిని చూస్తున్నాయి. కర్తవ్యశూన్యుడైనాడు. ఆవెంటనే గుప్తయోగి పాదాలుపట్టి "మహర్షి, చావనున్న నాకుమార్తె సజీవురాలు అయినదే కానీ ఆమె బ్రతికిన ఆనందము నాకేమున్నది ? అభంశుభం ఎరుగని నా బిడ్డకు యింతటి ఘోరభయంకరమైన నియమాలుదేనికి? చింతామణి నాకు ఒక్కగానొక్క కుమార్తె నా మేనల్లునికి యిచ్చి వివాహం కూడా చేయాలని నిర్ణయించు కున్నాను. దయతో యీ ఘోరమైన పనినివేరొకరి చేత చేయించండి. మీరు కోరని ధనంను సమర్పించుతాను". అన్నాడు ధీమంతమహారాజు.

అతను చెప్పిన దానికి ఆగ్రహించాడు, కూర్చున్న పీఠం నుండి చివాలున లేచాడు. "మహారాజా ! నీవు యివ్వనున్న ధనంయెంతైనా యెవరికి కావాలి ? చేతనయితే మారుమాట్లాడక నాకు యిచ్చినమాటను నెరవేర్చు! లేకుంటే నేను మరో చోటునకు పోయెదను. నా అంతటి మహర్షి, శక్తివంతుని మీదనే నీకు



నమ్మకంలేకుంటే నిన్ను నేను బాగుచేయలేను. నీ ఏకైకపుత్రిక చింతామణి మీద నీవు చేసిన ప్రమాణమును ఒక్కసారిగుర్తుకు తెచ్చుకో! తండ్రిగా నీకు తగని ప్రమాణం చేశావు. నేను వెడతాను. జరుగనున్నది జరుగకమానదు. అని లేచి నాలుగు అడుగులు వేశాడా గుప్తయోగి.

గుప్తయోగిని ఆపి అతని పాదాలమీదపడ్డాడు రాజు. "క్షమించండి స్వామీ క్షమించండి. మీరు కోరిన విధంగానే చేయదలచాను" అని అన్నాడు.

గుప్తయోగి సంతోషభరితుడు అయినాడు, శాంతించి అక్కడనే కూర్చున్నాడు.

## రహస్య భవనం

గుప్తయోగి చెప్పిన విధంగా ఆ నగరానికి తూర్పుదిశగా కొంత దూరాన భవనంనునిర్మించాడు. చుట్టూ గోడ భారీ ఎత్తున కట్టబడింది. భవంతి చాలా విశాలంగా వుంది. ఆలోపల ఒక దివ్యభవనం, ఆ భవనంలోని వేదిక, దానిమీద రగ్గు పరిచివున్నది. ఆ రగ్గు పర్చిన వేదికమీద నిలబడిన మనిషి రాకుమారిపట్టే కరవాలానికి అందేట్లు అక్కడ నిలబడుతాడు. అదంతా చెక్కకూర్పు దాని క్రింద విశాలమైన మరో గదివుంది. దానికి ఒకవైపు గుప్తయోగి నివసించేగది. మరొక ప్రక్కన రాకుమారి చింతామణి తన ఇష్టసఖి మంజులతో కలిసివుండే గది. క్రింద గదిలో వుండే గుప్తయోగి ప్రశ్నలు అడిగే సమయంలో ఒక్కచింతామణికి మాత్రమే కనబడతాడుకానీ ప్రశ్నలకి జవాబు ఇవ్వడానికి వచ్చిన వ్యక్తికి మాత్రం కనబడడు. ఆ గుప్తయోగి తలనరకమని సైగచేయగానే చింతామణి ఆ వచ్చినతని తలను నిర్దాక్షిణంగా నరికివేయాలి.

రాకుమారుడు నిలబడే వేదిక ఇతర సమయాల్లో ఎవ్వరూ ప్రవేశించే వీలుపడకుండా తలుపులు గట్టిగా బిగించబడతాయి ఆమెట్లున్నట్లు చింతామణికే తెలియదు. ఆ క్రిందవున్న భవనంలో ఒక క్షుద్రదేవత విగ్రహం వుంది. దానిముందు గుగ్గిలం వేసే నిప్పుల కుంపటి వుంది. అక్కడ పుర్రెలు ఎముకలూ పడివున్నాయ్. అది మాంత్రికుడు ఆరాధించే క్షుద్రదేవత మందిరం.

ఆ భవనంలో అంతాచీకటిమయంగా వుంది. కొన్నిచోట్ల రత్నాలగుట్టలు, ఆకాంతి పట్టపగలుగా కనిపించుతుంటుంది. యీ భవనం ప్రక్కన గట్టిగా ఎత్తున కట్ట బడిన బయటకు వెళ్ళే మార్గం, ఆతర్వాత కొద్ది బహిరంగ ప్రదేశం. అక్కడొక కందకం అది చాలా లోతునవుంది.

యోగి నిర్ణయించిన ప్రకారం చింతామణి తలకు స్నానం చేయాలి ! పట్టు వస్త్రాలు ధరించాలి. నవరత్నాలు పొందుపర్చిన హారాలు అలంకరించాలి. తదుపరి రాజేశ్వరి దేవికి నమస్కరించి, ఆ తదుపరి గుప్తయోగికిచ్చినమాట ప్రకారం దీక్షా కంకణంను చేతికి కట్టుకోవాలి. తదుపరి తనకోసం నిర్మించబడిన మందిరంలో ప్రవేశించాలి. ఆమెచే నరకబడిన తలలు విశాలస్థలంలో వున్న కోటగుమ్మానికి వ్రేలాడతీయాలి ఇది అక్కడ జరిగే పని.


# ప్రభాకర్ సాహసించారు

ప్రభాకరుడు చింతామణినివివామమాడాలన్నయేర్పాటుజరిగిపోయింది. అంతలోనే గుప్తయోగి తలపెట్టిన ఘోరంతెలిసింది. అతనికి యీవార్త తెలియ గానేఉజ్జయినీలోనూ,వజ్రపురంలోనూరాజకుటుంబాలవారుచింతాక్రాంతులైనారు.

ఉజ్జయినీరాజు సూర్యవర్మ,వజ్రపురిరాజు చంద్రవర్మ ప్రభాకరుడు సుధా కరుడు వారి యువరాజులు. యిద్దరూ సమవయస్కు కానీ ప్రభాకరుడు సుధాకరునికన్న ఆరుమాసాలు పెద్ద. చింతామణిని గురించిన వివరం తెలియ గానే ప్రభాకరుడు చివుక్కుమన్నారు. ప్రభాకర్, సుధాకర్‌లు ఇద్దరూ ధీమంత మహారాజుకు మేనల్లుళ్ళే! ఇద్దరూ విశాలహృదయం కలవారే !

చింతామణి ఈ వార్తను తెల్సుకున్న ప్రభాకర్ కలతవహించాడు. చింతా మణి మాయసాధువు వలయంలోపడిపోయిందంటే అది సహించరానిదిగా తలచాడు. ఆమెను ఆమాయాజాలం దారినుండి తప్పించి సంపూర్ణస్వతంత్రంను కలిగించతలచాడు.

తనుమరుద్వతీనగరం ప్రయాణమైవెడుతున్నట్లుతల్లిదండ్రులకుచెప్పాడు. వారు వద్దన్నారు. ఆ సన్యాసి మంత్రకారుడు అతన్ని నమ్మరాదు అని చెప్పారు. ప్రభాకర్ వినలేదు. ప్రయాణమై మరుద్వతీ నగరం వెళ్ళాడు.



ప్రభాకరుని రాకకు ధీమంత మహారాజు ఆనందించి తను వచ్చిన

ప్రభాకరుని రాకకు ధీమంత మహారాజు ఆనందించాడు. అతను వచ్చి నపనిని తెల్సుకుని ఆ సాహసమునకు తలవంచవద్దని సలహాయిచ్చాడు. కానీ ప్రభాకరుడు వినలేదు. ఆవేశం అతన్ని ముందుకి నడిపింది. వేగంగా వెళ్ళి ఘేగంట కట్టిన తాడును విసురుగా లాగాడు. రాజభటులు అతన్ని లోపలకు పంపారు. అతను వెళ్ళి వేదిక మీద నిలబడ్డాడు.

చింతామణి అడిగే ప్రశ్నలకు సమాధానం యిచ్చేటందుకు వచ్చిన మొదటి వాడు అతను. ఆమె వేదికను అలంకరించబోయి ప్రభాకరుని చూసి వెనక్కి తిరిగి లోపలకు వెళ్లింది. 'యేమిటి వచ్చావ్' అని అడిగాడు సన్యాసి.

"స్వామీ! ఆ వచ్చింది నాకు బావగారు. అటుచూస్తే బంధుత్వం, ఇటు చూస్తే గురువులవారి ఆజ్ఞ ! నన్నేం చేయమంటారు" అని అడిగింది.

గుప్తయోగికి కోపం వచ్చింది. సంభాళించుకుంటూ "చింతామణీ, కంకణం ధరించిన తదుపరి బాంధవ్యాలు పట్టించుకోరాదు. కానీ నీకు ఒక అవకాశంను యిస్తున్నాను. ఆవచ్చింది నీకు బంధువు అని చెప్పావు కనుక, వెళ్ళి అతన్ని ఏవిధంగానైనా వెనక్కి పంపేయి ! అందుకు నేనుకాదనను. కానీ ప్రశ్నలు విన్నాక సరైన సమాధానం చెప్పలేక పోతే ఆ వచ్చినవారు ఎవరైనా సరే తలనరకాల్సిందే ! ఇందుకు భిన్నంగా జరిగితే నేను ఎంతమాత్రం సహించ బోను" అన్నాడు గుప్తయోగి.

చింతామణి 'సరే'నంది వేదిక వద్దకు వెళ్ళింది. అతన్ని తిరిగి పొమ్మని ప్రశ్నలకు సమాధానం యివ్వ ప్రయత్నించి విఫలులు అయితే తలను నరకడం జరుగుతుందని ఇందుకు మార్పులేదనీ సన్యాసి చెప్పినట్లే చెప్పింది.

"చింతామణీ ! నేను ఇంతదూరం వచ్చింది. తిరిగి వెళ్ళేటందుకుకాదు. నేను పిరికివాడినీకాదు ! నీ చేత సన్యాసి అడిగించేప్రశ్నలకుసమాధానం యిచ్చి నిన్ను వెంట తీసుకువెళ్ళేందుకే వచ్చాను" అన్నాడు ప్రభాకరుడు ఆవేశపురితంగా అది నువ్వనుకున్నత సులభంకాదు బావా" అన్నది బాధతో చింతామణి.

"సులభమైనా కాకపోయినా నిన్ను విడిచివెళ్ళను. నిన్నుతీసుకు వెళ్ళలేని బ్రతుకు, బ్రతికినాఒక్కటే చచ్చినాఒక్కటే "అన్నాడు ప్రభాకరుడు." అంతేనా బావా" దీనంగా చూస్తూ అన్నది చింతామణి.

"అవును ! నువ్వు అడగదల్చుకున్న ప్రశ్నలు అడుగు" అన్నాడు ధీనంగా.

చింతామణి మాట్లాడలేకపోయింది ! 'సరే' అన్నది.

'ప్రశ్నలు యేమిటో అడుగు' అన్నాడు గట్టిగామళ్ళీ

"ఒకటవ ప్రశ్న సర్వం సన్యసించిన పరిశుద్ధ మునీంద్రుని చందంబున నటించి, రాజాదరణను పొంది, పూజారి మరదలకు అలవాటుపడి, మహామంత్రిని సంహరించి, ప్రియురాలతో కూడా సరిహద్దు రాజ్యానికి పారిపోయిన కపట సన్యాసి ఎవరు ? సరిహద్దు రాజుల వైరము యే విధంగా వుంది ? ఆరాజు లెవరు ? వారి పేరులు యేవి ?" అని అడిగింది చింతామణి.

తననుండి రక్షణ పొందిన రాజుకు విశ్వాసపాత్రుడుగా నటించి వారి చెరసాలయదున్న శత్రురాజ దంపతులను బందీనుండి తప్పించి తదుపరి వారిని విడదీసి, రాణీగారి పొందునుగోరి, మోసపోయిన యోగీంద్రుడు ఎవరు ? అతను ఇప్పుడు ఎక్కడున్నాడు ? తిరిగి ఆరాజ దంపతులు కల్సుకున్నారా ? ఇప్పుడేం చేస్తున్నారు ? వారి పేరులేమిటి ? ఇదినా రెండవప్రశ్న" అంది.

ఇంక మూడోప్రశ్న, పెండ్లి సందడిలో ప్రవేశంకల్పించుకొని ఆ రాజును వంచించి, ఆలయపాలకులు అయి యుండి నమ్మిసేవించిన రాజును, వారి కుమారులను, మోసంతో బందీలను గావించి, పరాయి రాజులతో చేతులు కలిపి, మొదటి రాజు సింహాసనం ఆశ్రయించిన సాహసి ఎవరు ? అతనిప్పుడు ఎక్కడవున్నాడు ? ఆ రాజదంపతులు ఏం చేస్తున్నారు ? వారెవరు ? యీ మూడు ప్రశ్నలకూ సమాధానం యివ్వు" అని అన్నది చింతామణి.

ప్రభాకరునకు ప్రశ్నల సారాంశం యేమిటో బోధబడలేదు. చింతామణి కరవాలంను పైకెత్తింది. "ఆగు చింతామణీ" తొందరపడకు, ప్రశ్నలకు సమాధానం వుంది. సమాధానం లేని ప్రశ్నలు ప్రశ్నలు కావు నీ ప్రశ్నలు యే ఆధారము వుండినవిగా లేవు. ప్రశ్నలు దేశానికి సంబంధిచినవా ! భారతానికి సంబంధించినవా, రామాయణానికి గానీ మరి యే పురాణానికిగానీ సంబంధించి నవా ? కాక సాంఘిక సమస్యలా ? చారిత్రాత్మక మూలం చంధోవ్యాకరణ తర్కమీమాంసంలోని విషయాలా ? దేనికి సంబంధించినవి ? యీ అవకతవక ప్రశ్నలు, యెలాగని ప్రశ్నలు అవుతాయి ? మీ పిచ్చి ప్రశ్నలకు సమాధానం

యివ్వలేదని రాకుమారులను సంహరించే అధికారం నీకు ఎవరిచ్చారు" అన్నాడు గట్టిగా –

చింతామణికి ప్రభాకరుడు అడిగినదంతా నిజమేననిపించింది.

అంతలో లోపలనుండి గుప్తయోగి "చింతామణీ ! మనది రాజ సభకాదు. పండిత సభ అంతకన్నాకాదు. మననిబంధనలకు బద్ధులై మన వద్దకు వచ్చినాడు. వారిని మన ప్రశ్నలకు సమాధానం యివ్వమని అడిగాము. అంతే ! మన ప్రశ్నలకు జవాబులే కావాలి గానీ వారు తిరిగి ప్రశ్నలు వేయడం మనకు అవసరం అతను అడిగినదానికి సమాధానం యివ్వాల్సిన పని మనకు లేదు. ముందు యీతని తలను నరికివేయి" అన్నమాటలు గట్టిగా వినిపించాయి.

ప్రభాకరుడు యేదో జవాబు చెప్పప్రయత్నించబోతుండగానే చింతామణి పట్టిన ఖడ్గం ప్రభాకరుని తలను నరికివేసింది. ఆ మరు ఘడియలో అతని తల కోటగుమ్మానికి వ్రేలాడదీయడం జరిగింది.

చింతామణి తనమందిరంనకు వేగంగా వెళ్ళి కూలబడింది. బావురు మని ఏడ్చింది.

ప్రభాకరుని మరణవార్తను విన్న ధీమంతరాజు కుటుంబమేగాక ఉజ్జయినీ నగరంలోనూ, వజ్రపురిలోనూ రాజకుటుంబాలవారికి తెల్సి మిక్కిలి దుఖితులు అయినారు.

## సుధాకరుని ప్రయాణం

ప్రభాకరుని దుర్మరణవార్త కుటుంబానికి తెలియడంలో సుధాకరుడు మండిపడ్డాడు. చింతామణి స్వయంగా ప్రభాకరుని తలను నరకడమా ఎంత విపరీతం ? యెంతటిఘోరం ? ఎవడాముని ? వాడికి తలలు నరికేటంతటి అధికారంను ఎవరిచ్చారు? అందరూ ఆ సన్యాసి అడుగులకుమడుగు లొత్తుచున్నారు? నేను తక్షణం వెళ్ళి ఆ కపట సన్యాసిని నరికి లోక కల్యాణం గావించుతాను. అంతేకాదు చింతామణిని చెరవిడిపించి తీసుకువస్తాను." అని ఆవేశంతో బయల్దేరాడు సుధాకరుడు.



తల్లిదండ్రులు అయిన చంద్రవర్మ మహారాజు, వారి సతి పద్మావతులు కుమారుని వెళ్లవద్దని మందలించారు. "యువరాజా! ఆ సన్యాసి ఎంత మంత్ర తంత్రాలు వున్న వాడోననిపిస్తున్నది. ముందు అతన్ని గురించి తెల్సుగోకుండా తొందరపడి వెళ్లడం మంచిదికాదు. ఆలోచించకుండా వెళ్ళిన ప్రభాకరుని గతియేమైంది ? అందులోని మాయామర్మాలు తెల్సుకోకుండా తొందరపడితే మేలు జరక్కపోగా కీడుజరిగే అవకాశం వుంటుంది ? ముందు వెనకలు మంచి చెడులు ఆలోచించినాక దేనికైనాతొందరపడడంమంచిది !" అన్నారు రాజ దంపతులు.

"మీరు అన్నమాటల్లో యెంతో యోచనవుంది. నా ఆవేశాన్ని అదుపులో పెట్టుకున్నాను. ముందు నేను మరుద్వతీ నగరం వెడతాను. అక్కడ పరిస్థితుల్ని తెల్సుకుంటాను. తెలివిని ఉపయోగించి సన్యాసి అడిగే ప్రశ్నలు తెల్సుకుంటాను. అనంతరం దేశదేశాలూ తిరిగి అతను అడిగే ప్రశ్నలకు సమాధానంను తెల్సు కుంటాను. ఆ తర్వాతనే చింతామణి వద్దకు వెడతాను" అని చెప్పి తనను ఆశీర్వదించమని తల్లిదండ్రులను కోరాడు సుధాకరుడు.

సుధాకరుడు చెప్పింది తల్లి దండ్రులకు నచ్చింది. అతడ్ని ఆశీర్వదించి పంపారు. ఆవెంటనే సుధాకరుడు మరుద్వతీనగరం వెళ్ళాడు. రాజదంపతుల్ని కల్సుకున్నాడు.

కుశల ప్రశ్నలు అడిగిన తదుపరి "గుప్తయోగి అడిగే ప్రశ్నలకు జవాబు యివ్వడానికే వచ్చావా ?" అని అడిగాడు ధీమంతుడు. 'లేదు' అంటూ తను చేయనున్న పనిని రాజదంపతులకు విన్నవించాడు వారు ఆనందించారు.

సన్యాసి ప్రశ్నలు తనుమరువకుండా అతను చెప్పిన మొదటిరోజునే మొగలిరేకు మీద వ్రాసివుంచుకుంది ! అయితే ఆ మొగలిరేకు మీద వ్రాసి వుంచుకున్న సంగతి గుర్తుకురాలేదు. ఆమొగలిరేకు చింతామణి దాసి మంజులకు దొరికింది. ఆమెదానిని భద్రపర్చింది రహస్యంగా.

మంజులకు ఒకరోజు మహాకాళి కలలో కనిపించింది. "అమ్మాయీ ! నీ వలన నీ స్నేహితురాలుకు కొంతమేలు జరగాల్సివుంది. వేదికక్రిందుగా లోపలకు వెళ్ళడానికి మెట్లున్నాయ్ ! గదిమాత్రం అంధకారంగావుంటుంది !

దానికి వెనకనే ద్వారం వుంది. తలుపు తెరిస్తే పెద్ద సరస్సువుంది. అక్కడనే గోడకు దగ్గరగా వుంది శిల ! నీవురేపు అచటికివెళ్ళు ! ఆ శిలమీద కూర్చో ! అంటే అంతకు ముందే అక్కడికి ఒకరు వచ్చి కూర్చుని వుంటారు నీవు ఆయన్ని కలుసుకొని నీవు చిక్కించుకున్న ఆ మొగలిరేకును అతనికియివ్వు ! " అంది.

"ఎవరా యువకుడు" అడిగింది మంజుల.

"కావాల్సినవాడే, నువ్వు అతన్ని చూడగానే పోల్చుకోగలవు" అని చెప్పింది కాళికాదేవి. ఆ తదుపరి ఆ యువకుడే మీకు విజయం చేకూరుస్తాడు" అని చెప్పి అంతర్ధానం అయింది కాళికాదేవి.

కలలో కబడి చెప్పిన దేవి మాటల్ని నమ్మింది. ఆలోచించింది. మొగలి రేకుని భద్రపర్చుకొని కాళి ఆనతిప్రకారం అక్కడికి వెళ్ళింది సాయం సమయంలో చల్లగాలికోసం జనం ఆ సరస్సు వద్దునకు వచ్చి కూర్చుంటారు. సుధాకరుడు వచ్చి కూర్చున్నాడు. కొందరు సరస్సులో దిగారు స్నానానికి, వాళ్ళు అందులో యీతకొడుతున్నారు. ఒక యువకుడు నీటమునిగి ప్రాణాపాయ స్థితలోవున్నాడు. అదిచూశాడు సుధాకరుడు. "అయ్యో ! అతను నీటమునిగి మరణించేటందుకు సిద్ధంగాఉన్నాడు. యెవరూ అతన్ని రక్షించరేం ! అంటూ ముందు వెనుకలు ఆలోచించకుండా సుధాకరుడు నీటిలో దూకి అతన్ని రక్షించి బయటికి తీసుకొచ్చాడు. అతన్ని ఒకబల్లమీద పడుకోబెట్టాడు. తను దిక్కులు చూస్తున్నాడు.

అదే సమయంలో ఎదరుగావున్న ద్వారం తెరవబడింది. చిరునవ్వుతో మంజుల బయటకువచ్చింది. సుధాకరుని వెంటనే గుర్తుపట్టింది. అతని వేపు వేగంగా అడుగులు వేసింది. అతనూ మంజులను చూసి గుర్తించాడు.

"ఎవరు ? నువ్వా" అన్నాడు సుధాకరుడు.

చనువును కల్పించుకుంటూ "నీకు సన్నిహితురాలనే" అని అంది.

నీకు నువ్వు కోరిన వివరాలు తెలిపేటందుకే వచ్చాను" దిక్కులు చూస్తూ తిరిగి అన్నది మంజుల.

"ఏ వివరాలు" ! అగిగాడు సుధాకరుడు.

"మీరునన్ను రాకుమారి మందిరంలోనే చూసి వుంటారు. నా పేరు మంజుల మీరు వజ్రపురాధీశ్వరులవారి కుమారులు సుధాకరులవారు" అని



యింతేదోచెప్పటోగా "ఆ గుర్తుకి వచ్చింది కూర్చొనిచెప్పు ! నువ్వు చింతామణి ఇష్టసఖివి. ఆమె వద్దనే వుంటున్నావనీ విన్నాను అన్నాడు.

చింతామణి క్షేమసమాచారాలు చెప్పింది. తదనంతరం తనకు మహాకాళి కలలో కనబడి చెప్పిన మాటలు చెప్పింది. తనవద్ద భద్రంగావున్న మొగలిరేకును తీసి అతనికిచ్చింది. ఆ మొగలిరేకును చదువుకున్నాడు. మహదానందభరితుడు అయినాడు.


"మంజులా! నువ్వుచేసిన యీమేలు యెన్నటికీ మరులేను. దేవీ ఆనతో మాయావి అడిగించుచున్న మూడుప్రశ్నలకూ జవాబులు సేకరించుకొని వస్తాను. నువ్వునాకుచాలా మేలుచేశావు. నాఆలోచనకు మంచిదారినిచూపించావు" అని అన్నాడు సుధాకరుడు. మంజులు "మీరు చేసేపని త్వరితంగా చేయాలి" అంది.

# సుధాకరుని ఆలోచన-మునిదర్శనం

సన్యాసిఅడిగే మూడు ప్రశ్నలూ యేమిటన్న సందేహంలో వున్న సుధాకరునికి యిప్పుడు ఆ మూడు ప్రశ్నలూ తెలిసినా వాటికి జవాబులు ఎక్కడ లభ్యపడతాయన్న ఆలోచన ప్రారంభమైంది. మంజుల చేసిన సహాయంను గురించి రాజదంపతులకు తెలిపాడు. వారి అంగీకారంతో ప్రయాణం అయివెళ్ళాడు.

సుధాకరుడు బడలికను పాటించకుండా యెంతో ప్రయాసపడి యెంతో దూరం గుర్రంమీద వెళ్ళాడు. మూడు మార్గాలు ఒకే చోటున కనిపించాయి. తను ఎటు వెళ్ళాలి ? అనుకుంటూ అక్కడ నిలబడి ఆలోచిస్తున్నాడు. అదేసమయంలో ఎవరో 'రాజకుమారా' అని పిలిచారు. ఆ గొంతు ఎవరిదని నలువేపులా చూశాడు. "నిన్నే సుధాకరా" అన్నది ఆ గొంతు మళ్ళీ -

ఆమె ఎవరో పేరుపెట్టి కూడా పిలుస్తున్నది. ఇక్కడ నేను తెలిసినవారు యెవరబ్బా!" అనుకుంటున్నాడు అంతలో "ఇటురా నాయనా" అని వినిపించింది. ఆమాటలు వినబడినవైపు పరీక్షగాచూశాడు. అదేసమయంలో మరోముని సుధాకరుని సమీపించారు.






"భయపడకు చిరంజీవీ" నువ్వు తూర్పుదిశగా పదియోజనాల దూరం వెళ్లు! అక్కడ ఒక ముని తలక్రిందులుగా తపస్సు చేస్తున్నాడు ఆయన్ని దర్శించిన నీకు మేలుకలుగుతుంది. అని చెప్పాడు. ఆ వెంటనే వెళ్ళాడు ఆ ముని.

ప్రయాణబడలికను పట్టించుగోకుండా పదియోజనాలూ ప్రయాణం చేయడానికి యెంతోసేవు పట్టలేదు. తలక్రిందుగా వుండి తపస్సు చేస్తున్న మునికి నమస్కరించాడు. మునిపలకలేదు. యింక పిలువకూడదు అనుకొని అవతలగా వున్న బండమీదకూర్చున్నాడు. కొద్దిసేపటికి ఆమునికళ్ళు తెరిచి చూశాడు! అతన్ని పిల్చి ప్రక్కన కూర్చుండమన్నాడు ఆముని. అతను అలాగనే చేశాడు.

"నీవెవరు" అని అడిగాడు ముని.

సుధాకరుడు తనెవరో చెప్పాడు

"నాతో నీకు పనేమిటి ?" అని అడిగాడు మళ్ళీ

సుధాకరుడు చెప్పబోగా "నీకు నావలన కావలసిన పనేమిటి ? అని అడిగాడు మళ్ళీ.

సుధాకరుడు జరిగినదంతా వివరంగా చెప్పాడు.

"బిడ్డా ! నీవు మంచిపనికే కంకణం కట్టుకున్నావు. గుప్తయోగి బహు మోసగాడు. ఆ నీచుడు అడిగించే మూడు ప్రశ్నలకూ జవాబులు వరుసగాలభ్యపడగలవు. ముందు కాంశ్య నగరం అవతల లభించును. దానిని సంపాదించడం అంత సులభమైనదికాదు. యెన్నో ప్రమాదాలకు గురి అవ్వాల్సివస్తుంది. నీకు ధైర్యసాహసాలుంటే ఎదురయ్యే ఆటంకాలు వలన ప్రమాదం వుండదు ! కాలయాపన చేయక వెళ్ళాలి. అయితేకార్యంనెరవేరుతుంది. నీకుయీ సమయంలో ధైర్యసాహసాలు, ఉపాయాలూ అవసరం. ఇక్కడికి దక్షిణదిశగా యిరవై అయిదు యోజనాలు పోయినపిదప నీకు మొదట యాలానగరం కనిపించుతుంది. నీకు ప్రమాదం యేదయినా సంభవించినపుడు మనస్సులో 'జై' మృత్యుంజయ మహామునియే నమః అని అనుకో నీకు విజయం కల్గుతుంది. "ఇకపోయిరమ్ము" అని దీవించాడు. సుధాకరుడు ప్రయాణమై వెళ్ళాడు.

# సుధాకర్ సాహసయాత్ర

అతనిగుర్రం వేగాన్ని పుంజుకొని వెడుతున్నది. సూర్యభగవానుడు నడినెత్తినవున్నాడు. ఎండతీవ్రత అధికంగావుంది. శరీరంఅంతాచమటతో నిండి వుంది. గుర్రంకూడాబాగాఅలసిపోయివుంది. అదిఒక వనప్రదేశం. సేదతీర్చు కొనేందుకు గుర్రం దిగి అతనొక చెట్టుక్రిందకూర్చున్నాడు. గుర్రాన్ని పచ్చికమీదకు వదిలాడు. చెట్టుక్రింద నడుంవాల్చేడేమో బాగా అలసివున్నందున వెంటనే నిద్ర పట్టేసింది. చాలా సేపటికి అంటే సంధ్యాసమయానికి మెళకువ వచ్చింది. కళ్ళ నలుపుకొని దిక్కులు చూశాడు. అతడు వుండాల్సిన చోటున లేదు.

అతనికాళ్ళు చేతులూ కదలడానికి వీలుపడకుండా బంధించారు ఎవరో? గుర్రం యేమైందో కనిపించలేదు అంతా అగమ్యగోచరంగా వుంది. ఆలోచిస్తున్నాడు తనగతేమవుతుందో నని.

అంతలోనే తప్పెట్ల మోతవినపడింది. కత్తులు గొడ్డళ్ళు పట్టుకున్న కోయవాళ్ళని తెల్సింది. వాళ్ళను చూశాడు.

సుధాకరుడు దిక్కులు చూశాడు. వాళ్ళు కనిపికోయ వాళ్ళు మనుషులు వికటంగా నవ్వుతూ తనచుట్టూ చేరినారు. కోయవాళ్ళు మాట్లాడలేదు. అతని మాటలు వినిపించుకోలేదు. అతన్ని తమతో యీడ్చుకు వెళ్ళారు. వాళ్ళతీరును చూసి వారు తనను బలివ్వడానికే బంధించినట్లు నిర్ణయించుకున్నాడు. వాళ్ళభాషతనకు అర్థం కావడం లేదు. తనభాష వారికి తెలుస్తున్నదో లేదో తెలియదు. మౌనంగా వెంట వెళ్ళాడు.

సుధాకరుని శరీరం అంతటా పసుపు పూశారు. వేపమండలు మొల చుట్టూ కట్టారు. వారి గూడెం అంతా పూరేగించారు. అనంతరం కొండ దేవత గుడికి తీసుకొని వెళ్ళారు. బలిపీఠం దగ్గర నిలబెట్టారు.

సుధాకరుడు భయపడ్డాడు. తన ఆయువు నేటిలో పూర్తి అవుతుందని తలచాడు. కానీ తన ప్రయత్నం తనుచేసి వాళ్ళనుండి తప్పించుకోవాలని ఆలోచి





స్తున్నాడు. అంతలో తలక్రిందుగా తపస్సుచేస్తున్న ముని గుర్తుకు వచ్చాడు. ఆయన ఆపద సమయంలో తలవమన్నమాటగుర్తుకి వచ్చింది. "జై మృత్యుం జయమునియేనమః" అన్నాడు. అంతేకాదు యెన్నోసార్లు మనస్సులో అనుకుంటు న్నాడు. అతనికి కళ్ళుమూతలు పడుతున్నాయ్. మంత్రంపఠించడం మానలేదు. అంతలో ఒక కోయవాడు గండ్రగొడ్డలి చేబట్టి సుధాకరుని సమీపించాడు. కాళ్ళుచేతులూ కదిలేందుకు వీలుపడకుండా బంధించివుండడంచేత అసహాయ డుగా నిలబడ్డాడు సుధాకరుడు. కోయువాడు గొడ్డలిని పైకెత్తి అతని కంఠంమీద వంగి గట్టిగా కొట్టాడు. మెడమీద పడాల్సివున్న గొడ్డలి అతని మెడమీదకు పడలేదు. వేరొక కోయివాడి మెడమీద పడింది వెంటనే కోయివాళ్ళలో అల జడివినబడింది. సుధాకరుడు కళ్ళు తెరిచి చూశారు.

అతనికి అమాంతం ఆనందం, ఆశ్చర్యం కలిగినాయి. అనుకోకుండా అంతలోనే యింతమార్పు సంభవిస్తుందని అక్కడున్నవారు యెవ్వరూ ఊహించ లేదు. అదే సమయంలో సుధాకరుడి గుర్రం ఎటునుండి వచ్చిందో, ఎక్కడి నుండి వచ్చిందో పెద్దపెట్టున సకలిస్తూ వచ్చింది. అందర్నీ చిందరవందరగా చెల్లాచెదురుగా తరిమింది. కోయివాళ్ళను తన్నింది. గుర్రం వారిని యేమైనా చేయ గలదని భయపడ్డారు. ఎక్కడివారు అక్కడవుండకుండా పారిపోయినారు. యేదో ప్రమాదం ప్రళయంగా సంభవించనున్నదని కోయగూడెం అంతా హడలి పోయింది. తదనంతరం సుధాకరుడు బంధించిన కట్లను వూడతీయగా గుర్రం వద్దకు చేరాడు. గుర్రంమీద ఎక్కిదాన్ని వేగంగా పరిగెత్తించాడు.

# విక్రమార్కునితో స్నేహం

అదొకఅందమైనసరస్సు, పండువెన్నెల. కాంతివంతంగా ప్రకాశిస్తున్నది. అది కోయవాళ్ళు, కొండజాతి వాళ్ళు తిరిగే ప్రదేశంకాదని సుధాకరుడు గ్రహించ గలిగాడు. సుధాకరుడు అక్కడ గుర్రంను దిగాడు. గుర్రంకు నీరుపట్టాడు. తను నిర్భయంగా ఆ వెన్నెలలో అక్కడున్న పచ్చిక మీద గుర్రంను వదిలాడు. తదుపరి ఆ సరస్సునవున్న ఫలవృక్షాలనుండి కొన్నితుంచుకొనితిన్నాడు. అక్కడనే

పూలపందిరివద్దనున్న వేదికమీద పడుకున్నాడు. బాగా అలసివుండుటవలన పడుకున్న కొద్దిసేటికే.నిద్రపట్టింది. తదుపరి అతను నిద్రలేచే సరికి తెల్లవారింది. సూర్యోదయం అయింది. చుట్టూ చూశాడు సుధాకరుడు

అతనికి అవితమైన ఆశ్చర్యం కలిగింది. అతని ప్రక్కనే యెవరో రాజ దూతవున్నాడు. ముందు అతన్ని చూసి కలవరపడ్డాడు. తమ దగ్గరలోనే గుడారాలు వేసివున్నాయి. రాజభటులు కోలాహలంగా తిరుగుతున్నారు.


అంతలో ఒక సేవకుడు వచ్చి సుధాకరునకు నమస్కరించాడు. ప్రభువులకు జయమగుగాక ! "అన్నాడు" తమకు యిప్పుడు యిలాపురాధీశుడు అయిన జయసేనమహారాజు కుమారులు విక్రమార్క భూపాల యువరాజుగారి ఆశ్రయమునందు వున్నారు" అని అన్నాడు.

యిలాపురం అనగానే మనస్సు అనందపరవశమయింది. ఆ వెంటనే భటుని ఉద్దేశించి "మీ పురము పేరేమిటి ?" అని అడిగాడు.

చెప్పానుగా రాజా "యిలాపురం అని"అన్నాడు. "మా ప్రభువులు వేటకై వచ్చినప్పుడల్లా యిక్కడనే బసచేస్తుంటారు ? రాత్రి వచ్చిన మేము మా పద్ధతి అనుసరించి ఎప్పటిలాగా యిక్కడనే గూడారాలు వేసుకున్నాము యిది మామజిలీ స్థలం" అన్నాడు రాజభటుడు.

మేము గుడారాలు వేస్తున్న సందర్భంలో మా యువరాజు వారు నిద్రలో మునిగి వున్న మిమ్మల్నిచూసిజాలిపడ్డారు. సుఖనిద్రలోవున్న వారిని మేల్కొల పడం మంచిదికాదు ఆయనమిమ్మల్నినిద్రలేపలేదు. వారి వద్దకు తమర్ని తీసుకు రమ్మని మాకు చెప్పాడు మా యువరాజావారు. ముందుగా తమరికి ఉపచర్యలు చేసిన అనంతరం తనవద్దకు తోడ్కొని రమన్నారు. సేవకులద్వారా ఉపచర్యలు అందుకొని అనంతరం సుధాకరుడు లేచి భటుల వెంట వెళ్ళి యువరాజా వార్ని కల్సుకున్నాడు. నా పేరు సుధాకరుడు ! తమ పేరు విక్రమార్కువారని మీ గురించి అంతా ముందే తెల్సుకున్నాను అని నమస్కరించాడు సుధాకరుడు.

"మీరెవరు ! మీరాకకు కారణంఏమిటి? విశదీకరించండి" అని యువ రాజు విక్రమార్కుడు అడిగాడు.



విక్రమార్క రాజకుమారుడు సుధాకరుని ఉచిత రీతిని మర్యాదచేసి బైరాగి గురించి వివరించి చెప్పుట

సుధాకరుడు తనగురించి జరిగినదంతా అక్షరంవిడవకుండా వివరించాడు. అతను చెప్తున్న కథను వింటున్న సమయంలో విక్రమార్కునిలో క్రోధం అగ్నిజ్వాలలు అయినంతగా అనిపించింది.

అనంతరం విక్రమార్కుడు ఆనందంతో సుధాకరుని కౌగలించుకున్నాడు. "సోదరా ! నీవు చేపట్టినది చాలా గొప్పకార్యం. నీకు ఈ విషయంలో మా సహాయ సహకారాలు పొందగలవు. నువ్వు రావడం కూడా రావలసిన చోటునకే వచ్చావు ! ఇప్పుడు మా తండ్రిగారు అయిన జయసేన మహారాజుగారి వలన మీ మొదటి ప్రశ్నకు జవాబు చిక్కుతుంది. మానాన్నగారు యిలా నగరంకు రాకముందు మా గృహానికి దయచేసి మీ బడలికను తీర్చుకోండి మనం మనం బంధువులం కాగలం. "అని అంటూ అప్యాయతను చూపించాడు విక్రమార్కుడు.

వేట ముగిసిన అనంతరం సుధాకరునితో సహాఅంతఃపురంనకు బయల్దేరి వెళ్ళారు. సుధాకర విక్రమార్కులు. అతదుపరి విక్రమార్కుడు విడిది యేర్పాటు చేశాడు తన అంతఃపురంలోనే. భోజనాలకు పిలిచి తదుపరి అక్కడనే వున్న తండ్రి జయసేన మహారాజుని తనమిత్రుడు సుధాకరునకు, పరిచయం చేశాడు విక్రమార్కుడు. సుధాకరుడు అక్కడకు వచ్చిన కారణం కూడా విశదీకరించాడు తండ్రికి యువరాజు విక్రమార్కుడు.

భోజనాలు ముగిసినాయి. జయసేన మహారాజు సుధాకరుని వెంటపెట్టుకుని ఉద్యానవనానికివెళ్ళాడు. అక్కడున్న శిలాపెదికమీద కూర్చోబెట్టి తనూ కూర్చున్నాడు. అనంతరం సుధాకరుడుకి జయసేన మహారాజు అతని మొదటి ప్రశ్నకు అవసరమైన ఉదంతాన్ని వివరించాడు.

# మొదటి ప్రశ్నకు జవాబు

సర్వంత్యజించిన పరిశుద్ధ మునీంద్రుని చందంబునటించి రాజాదరణను పొంది. పూజారి మరదలుకి మచ్చికపడి మంత్రిని సంహరించి ప్రియురాలితో సహా సరిహద్దు రాజ్యానికి పారిపోయిన కపటసన్యాసి ఎవరు ? సరిహద్దు రాజుల వైరం ఏవిధంగా వున్నది ? ఆ రాజులు యెవరు వారి పేర్లు యేమిటి ? అని మొదటి ప్రశ్నను వివరించారు సుధాకరుడు.



"నాయనా ! చెప్తున్నాను విను" ! అంటూ ప్రారంభించాడు జయసేన మహారాజు.

మా నగరంలో వేణుగోపాల స్వామివారి ఆలయం వుంది. అది మా పూర్వీకుల నాటి కట్టడము. ఆ ఆలయానికి మేమే ధర్మకర్తలం. ప్రతియేటా ఉత్సవాలు చేయిస్తుంటాం. ఆ ఉత్సవాలకు ఇరుగుపొరుగు వూళ్ళనుండి జనం అధికంగా వస్తుండేవారు ఎంత మంది వచ్చినా అందరికీ అన్నంపెట్టి గౌరవించడం మా సాంప్రదాయం.

ఒక సంవత్సరం స్వాములవార్కి ఉత్సవాలు జరుపుతున్న సమయంలో నేను కుటుంబ సమేతంగా తిరిగి అంతఃపురం నకు వెడుతూ సింహద్వారం వద్దకు వెళ్ళేసరికి. అక్కడ లోపలి భాగంలోకుడివైపున వున్న అరుగుమీద కూర్చుని వున్నాడు.

వారు యతీంద్రులు అని నమ్మి వారికి నమస్కరించాడు. "మహాత్మా తమరు పరమేశ్వరుని అంశగాకనిపించుచున్నారు. అయాచితంగా మీ దర్శనభాగ్యం లభ్యపడింది. మీరు మా అంతఃపుర భవనాలకు దయచేసి మీ పాదధూళితో ఆ భవనాలను పవిత్రం చేయండి. నా సత్కారాన్ని అందుకోండి. అనుగ్రహించండి, అని అన్నాడు జయసేన మహారాజు.

అప్పుడా సన్యాసి "మహారాజా ! సర్వసంగ పరిత్యాగులం మేము అంతఃపురంలో అడుగుపెట్టకూడదు. మీకు మాయందు అభిమానం, భక్తి, విశ్వాసాలు వుండిన యెడల పాలుపండ్లు పంపిన చాలును. భక్తులకోరికను తిరస్కరించరాదని ఆ ఫలితంను మీకు కలిగించగలం" అని అన్నాడు ఆయోగి.

అతను చెప్పింది నిజమేననుకున్నాడు రాజు. అప్పటికప్పుడే అందమైన పర్ణశాలను నిర్మించి అందులోనికి ఆయన్ను ప్రవేశపెట్టాడు. ఆ పర్ణశాల దేవాలయ ప్రాంగణంలోనే యేర్పాటు చేయడం జరిగింది. సన్యాసికి యేలోపం రాకుండా రాజభటులని యేర్పాటుచేసి స్వామివార్ని జాగ్రత్తగాకనిపెట్టివుండమని చెప్పాడు. అది మొదలు నిత్యం ప్రజలకు జ్ఞానబోధనలు చేయడం మొదలు పెట్టాడు యోగి.

భక్తులు ఆయన హితబోధను వినేందుకు వట్టిచేతులతో వెళ్ళడం లేదు. కానుకలు తెచ్చి సమర్పించుకుంటున్నారు. స్వాములవార్ని దర్శించడం ఆయన ఉపదేశాలను పొందడం పురుషులు తక్కువకాగా స్త్రీలు అధిక సంఖ్యలో రావడం. స్త్రీలకు ఉపదేశం చేసేటప్పుడు పురుషులుండరాదన్న నియమం ఆచరణలో వుంది. ఆయనకు ఏకాంత సేవలు అధికమైనాయి.

ఆలయం పూజారిగారి మరదలు తిరువేంగళాంబాదేవి కూడా ప్రథమ పాత్రను వహించి పూజలు చేయడం, పురాణాలు చెప్పడం మొదలు పెట్టింది. ఆవిడకు ఇద్దరు శిష్యురాంద్రు వుండేవారు. క్రమేపీ తిరువేంగళాంబ గురువు గారుల కలయిక అధికమైంది. తొందరగానే ఆ ఇద్దరి మధ్యనా ప్రేమ కలాపాలు మొదలయినాయి. అది తెల్సుకున్న పూజారి స్వాములవార్ని ఎన్నోసార్లు మందలించాడు. వాళ్ళువినలేదు. ఇద్దరూ కలుస్తూనేవున్నారు. పూజారి ఆయన్ని తనంతటతానే ఆ నగరం నుండి వెళ్ళిపోవడం మంచిదని హెచ్చరించాడు సన్యాసి పూజారి మాటల్ని పట్టించుకోలేదు.

చివరకు ఆ ఇద్దరితంతు రాజవిచారణకు వెళ్ళింది. మహారాజు ఆవేశపరుడుఅయినాడు. మహామంత్రిని పిల్చి ఆ సన్యాసిని బంధించి తీసుకు వచ్చి రాజసభలో నిలబెట్టమన్నాడు. మంత్రి ఆ యేర్పాటున కొందరు రాజభటులను వెంటపెట్టుకుని పర్ణశాలకు వెళ్ళాడు. తనను బంధించేటందుకు రాజభటులు స్పృహతప్పారు. అదే సమయంగా ఎంచి పూజారిమరదలుని తీసుకొని పారిపోవ ప్రయత్నించుచుండగా మంత్రికత్తితోఅడ్డగించాడు. తనవద్దనున్న ఖడ్గంతో మంత్రి తలను నరికి చంపేడు. ఆ వెంటనే ఇద్దరూ పారిపోయారు.

ఆ తదుపరి ఎంతవెతికించినా తిరువెంగలాంబాదేవికానీ సన్యాసికానీ కనిపించలేదు.

సరిహద్దు రాజ్యమైన అవంతీపురం పాలకుడు జయసేన మహారాజునకూ గతకాలంనుండే విరోధం కలదు. అంతే అవంతీనగర రాజులు తగినంత బలగం లేక యిలానగరంను జయించలేక ఎక్కడో దూరాన కాలం గుడుపుతున్నారు. అవంతీ రాజగజపతి సింహనరేంద్రులు ఈవిధంగావున్న సమయంలో ఒకసారి అకస్మికంగా గజపతి సింహుడు యిలానగరం మీదకు దండెత్తడం



జరిగింది. వీరు వస్తారన్న నమ్మకం లేక వారు సిద్ధంగాలేని యుద్ధానికి సిద్ధమై ఎదుట పడిన తర్వాత యుద్ధం తప్పదు కదా ! ఇరుపక్షాలు పట్టుదలతో పోరాడడం జరిగింది. యిలానగరం రాజుకే విజయం దక్కింది. ఆ సందర్భంలో యిలా సైన్యాధిపతి విశ్వభయంకరుడుగా తక్షణం గజపతిని బంధించి రాజ సభకు ఈడ్చుకు వచ్చినిలబెట్టాడు.

యిలా సంప్రదాయ పద్ధతులను అనుసరించారు. ఎంతటి పగివాడైనా చేతికి చిక్కినప్పుడు సంహరించడం, శరణుజొచ్చినవారిని క్షమించి శిక్షించడం లేదు. "గజపతి రాజా ! యిప్పుడెందులకు యుద్ధం చేశావు ?" అని అడిగాడు సేనాని.

"జననష్టం కాక, మీకు రాజ్యం దక్కిందా ? తిరిగి అడిగాడు సేనాని.

అప్పుడు గజపతి సింహుడు ఇలా అన్నాడు "జయసింహ మహారాజా నేను వెనుకటి గజపతినికాదు. నీకు శరణార్ధిని. ముందు నన్ను బంధవిముక్తుని గావించు జరిగిన కథనంతా వివరించుతాను. అని అన్నాడు".

ఆ వెంటనే రాజాజ్ఞను పాటించి అతన్ని బంధవిముక్తుడుని చేశారు రాజభటులు.

ఆ వెంటనే గజపతి రాజు ఈ విధంగా వివరించాడు.

"మహారాజా ! నేను కొలువుదీరి యున్న సమయంలో ఎక్కడినుండో యొక యేగేంద్రులు రావడం జరిగింది. మేము ఆయన్ని గౌరవించి కూర్చోడానికి పీఠంను చూపించాను. ఆవచ్చిన సన్యాసి నాతోయిలా అన్నాడు అని చెప్పాడు" గజపతిరాజు. గజపతిరాజా ! అతితొందరలో నీకు చక్రవర్తి అయ్యేయోగం వుంది. గొప్పదశకలగనున్నదని అన్నప్పుడు ఎవరికైనా భ్రాంతియేకదా ! అతని మాటకు విలువ యిచ్చి, నిజముగానా ఎలాగు మహర్షి అన్నాను నేను.

మేము యోగులం మానోటి మాటకు విలువుంది. తమకు శత్రువులు అయిన యిలాపురం రాజును ఓడించగల రహస్యం నాకు తెల్సును. ఆప్రకారం నువ్వు దండెత్తి వారిని ఓడించగలవు ! యివి చెప్పేటందుకే సర్వేశ్వరుడు యిచ్చుటికి పంపాడు అన్నాడు. అతని మాటలు నాకు నచ్చినాయి. చక్రవర్తి





పదవి వస్తున్నదంటే ఎవరికైనా ఆశేకదా ఆ ఆనందంతో సన్యాసికి మా రహస్యమందిరంలో స్థానం కల్పించాను.

రాజా ! నేను కపటి సన్యాసి రూపంలో యిలాపురంలో అడుగుపెడతాను. అచటనున్న ప్రభువులుని నమ్మించగలను. నాకు మీరు చేయాల్సినదల్లా ఇద్దరు వేగులవారిని నా వద్ద వుంచిన చాలును. వాళ్ళు నా భక్తులుగా రూపాలు మార్చుకొని నగరంలో తిరుగుతారు. అక్కడి రహస్యాలు నాకు తెలియపరుస్తారు. సమయం కనిపెట్టి నా సూచన ప్రకారం బహుకొద్ది సైన్యంతో యిలాపురం చేరి ఆ రాజును సులభంగా పట్టుకోవచ్చును. అని చెప్పాడు నేను ఆజ్ఞానినై దూరం ఆలోచించక అతని మాటలువిని లొంగిపోయినందులకు నా అపరాధాన్ని క్షమించకోరుచున్నాను. అన్నాడు గజపతిరాజు.

ఆ మరుక్షణం నేను అతను చెప్పింది విని కొంతధనంను యిచ్చాను. ఆ "తర్వాత యేమైంది ?" అని అడిగాడు జయసేన మహారాజు " ఏముంది అతను మహాయోగిలాగా సంచరించాడు అని అర్థం చేసుకున్నాను. తదుపవి యోగి మీ రాజ్యానికి వచ్చి మహాయోగిలా నాటకం ఆడాడు ? నావేగులను సాధువులుగా మీ నగరంలో ప్రవేశింపచేసి యిక్కడి విషయాలు నాకు ఎప్పటి కప్పుడు చేరవేశాడు. కొంతకాలానికి ఆ నీచుడు మీ అందర్ని నమ్మించి మీ పట్లవిధేయుడు అయినాడు చివరికి అతనిపాపం పండింది. పూజారి మరదలుతో సహా సరాసరి నావద్దకువచ్చి చేరాడు. నాకు అప్పటికీ బుద్ధి కలగలేదు. వార్ని నాశ్రేయోభిలాషిగా ఆశ్రయం యిచ్చాను. ఆయన చెప్పిన విధంగా మీకోటను పట్టుకున్నాను. విజయం తప్పదన్న నమ్మకంతో మీ మీద దండెత్తి వచ్చాను. కానీ యదార్థంగా చెప్పాలంటే ధర్మం జయించింది. తొందరపాటుతో యింత దుర్మార్గంనకు తలవంచినా మీ ధర్మబుద్ధికి నేను మరోసారి క్షమాపణ చెప్పు కుంటున్నాను" అని అన్నాడు గజపతిరాజు.

మరో రెండు ఘడియలు ఆగి "రాజా ! నేను చెప్పింది కట్టుకథ కాదు మీరు నమ్మేటందుకు నేనొకమాట చెప్తున్నాను. అది యేమనగా నాకున్న యేకైక పుత్రిక పద్మావతిని మీ కుమారునకు యిచ్చి వివాహం చేసి మీతో చుట్టరికం కలుపుకోవాలన్న వాంఛవున్నది. అప్పుడు నాకుమార్తె మీయువరాజు విక్రమార్కుని

భార్యగా మీకు కోడలుఅవుతుంది. ఎందుకంటున్నానంటే ముందెప్పుడైనా మీకు ముప్పు కలిగించితే నా కుమార్తెకు అపచారం చేసినవాడను అవుతాను కదా ! నా కోరిక తమరు కాదనవద్దని దీనాతిదీనంగా వేడుకుంటున్నాను. అన్నాడు గజపతిరాజు. జయసేన కొంతసేపు ఆలోచించాడు. గజపతి చెప్పినట్లుగానే అతని కుమార్తెను తన కుమారుడు విక్రమార్కునకు చేసుకొనుటకు అంగీకరించి గజపతి రాజుని సంతోషపరిచాడు.

ఇది ఇలావుండగా సైన్యాధిపతి కొంతమంది రాజభటులను వెంటపెట్టుకొని సరిహద్దు రాజ్యానికి వెళ్ళాడు. కపట సన్యాసికై కోటను అంతా గాలించాడు. ఆ సన్యాసి కనపడలేదు. అంతేగాకుండా ఆ సన్యాసి వెంట తీసుకువెళ్ళిన తిరువేంగలాంబను హత్యచేసి పారిపోయినట్లు తెలిసింది.

"ఇది జరిగిన కథ ! అన్నాడు సుధాకరునితో జయసేన మహారాజు సుధాకరుడు తృప్తిగా ఊపిరి పీల్చుకున్నారు.

కథను వినిన సుధాకరుడు వారికి కృతఘ్నుతాభినందనలు సమర్పించి తన రెండవ ప్రశ్నకు సమాధానం సేకరించేటందుకు ప్రయాణమయినాడు.

వెడుతూ మహారాజా ! వాడి ప్రశ్నలకు సమాధానాలు చిక్కించుకున్న తదుపరి తమరికి కబురుపంపుతాను. తమరు రావాలి. అందరం కలసి ఆ సన్యాసికి బుద్ధి చెప్పాలి. అని అన్నాడు సుధాకరుడు.

జయసేనమహారాజు అంగీకరించాడు.

అతనిరెండో ప్రశ్న క్యాంశ్య నగరం గురించి చెప్పి దారిచూపవలసిందిగా వర్తకులను కోరాడు సుధాకరుడు. రాజు సుధాకరుని గురించి పరిచయం చేసి అతనికిక్యాంశ్య నగరంనకు తీసుకువెళ్ళమని చెప్పాడు. ఆ వర్తకుల నివాసం యిలానగరంలోనే! వారుతరచూవ్యాపారనిమిత్తం కాంస్యనగరంవెడుతూంటారు. అందువలన వారితో వెళ్ళమని సుధాకరునకు చెప్తూ తీసుకువెళ్ళమని వర్తకులకు చెప్పారు రాజు.

అప్పుడు వర్తకులు "మహారాజా ! కాంశ్య నగరం మాకు పరిచయం వున్నదే ! ప్రయాణం మాత్రం ఎంతో ప్రమాదకరమైనది ఆ నగరం వెళ్ళినవారు తిరిగి వచ్చే వరకూ నమ్మకం వుండదు ప్రాణాల మీద అశవదులుకున్నవారే



నగరం". అని చెప్పాడు వర్తకుడు
వెళ్ళాలి. అదిహాటక ద్వీపంనందు మధ్యగాఉన్న
ఒకడు. ద్వీపానికి చుట్టూవున్న తీరంలో రత్నాలు, విచ్చలవిడిగా పోగులుగాపోసి
వుంటాయి. అక్కడ గండభేరుండ పక్షులున్నాయి. అవి చాలా భయంకరమైనవి.
ఆ పక్షులు ఆకాశంలో ఎగురుతూ వుంటాయి అప్పుడు మనం చీకటిపడిందన్నట్లు
చీకటి భూమిమీదఆవరించుకుంటుంది. ఆపక్షలుగేదెలను, దున్నలను సులభంగా
తన్నుకొని ఎటో వెళ్ళిపోతాయి. ఎక్కడికి పోయిందీ ఎవరూ చెప్పలేరు.

ఆ ద్వీపానికి చుట్టూవున్న సముద్రంలో సుమారు యోజనం దూరాన
లోతైన సుడిగుండాలున్నాయి అదుపు తప్పితే నీటిలో మునిగివున్నటువంటి
ఎత్తయిన కొండలకు ఓడలుఢీకొంటే ఆ ఓడముక్కలవుతుంది. మంచి అనుభవం
కలిగిన నావికులు తగు జాగ్రత్రపడి నావలు నడిపించుచున్నప్పటికీ పెద్దపెద్ద
తిమింగలాల బారినుండి తప్పించుకొని బయటపడడంచాలాకష్టం. ఇవన్నీ మీకు
తెలియదు కదా ! అదుకని చెప్తున్నాను వీలయితే ప్రయాణం విరమించుకోవడం
మంచిది. అని చెప్పాడు మరో వ్యాపారి.

"ఏమైనా సుధాకరుని కాంస్యనగరంలో ప్రవేశపెట్టిరండి" అని ఆజ్ఞాపించాడు రాజు.

వర్తకులు కాదనలేదు. సుధాకరుని వెంట తీసుకొని ఓడలో బయల్దేరి వెళ్ళారు వర్తకులు.

## దారితప్పిన ఓడ

ఓడపై ప్రయాణించేటందుకు ముందుగానే జయసేన మహారాజు ఓడ నిండుగా ప్రయాణీకులకు అవసరమైన ఆహార పదార్థాలను సమకూర్చాడు. తిమింగలాలు వస్తే వాటిని చంపేటందుకు అవసరమైన ఆయుధాలనూ ఏర్పాటు చేశాడు. సుధాకరుడు అవసరాలకు వినియోగించుకునేందుకు కొంత ధనమును యిచ్చాడు.

మహారాజు జయసేనుడు, యువరాజు విక్రమార్కుడు, మంత్రి తదితరులు ఓడ ఎక్కేందుకు సిద్ధంగా వున్న సుధాకరునకు వీడ్కోలు చెప్పారు.

ఆ ఓడ సముద్రంలోవారం రోజులు నడిచింది. చేరవలసిన ప్రదేశానికి యెటువంటి ఆపదలు ఎదుర్కొనకుండా చేరబోతున్నందుకు ఓడలోనివారు మిక్కిలి ఆనందించారు.

అంతలోనే గాలిలో మార్పు రావడం జరిగింది. వర్షం పడే సూచనలు కనిపించినాయి.

క్రమంగా వర్షం మొదలయినది. అది తుఫానుగా మారింది. నావికులు తమ ఓడల లంగరులను నీటిలోనికి జారవిడిచారు కెరటాలు భారీఎత్తున పైకి లేవడం మొదలయింది. నావకు తాకిడి అధికమైనది. కెరటాలతోబాటు వేగంగా పరిగెత్తుకువచ్చిన తమింగలం కూడా నావకు తాకుతున్నవి. యీ సమయంలో ప్రయాణీకులు బ్రతుకుమీద ఆశవదలుకున్నారు. బ్రతుకుమీద నిరాశ గలిగియిష్టదైవాలను స్మరించుకుంటున్నారు. ఆ సమయంలో సుధాకరుడు కూడా "జై మృత్యుంజయ మహామునియే నమః" అని లోలోన స్మరించుకుంటున్నాడు.

అర్ధరాత్రి సమయానికి తుఫాన్ తగ్గింది. వాతావరణం ప్రశాంత అయింది. మరల ఓడ బయల్దేరింది. యీ సందర్భంగా ఓడ దారితప్పింది ద్వీపం చేరవలసిన నావ మరొక ద్వీపం చేరడం జరిగింది.

ఓడ తీరం చేరింది. తీరవాసులైన కీచకులు నావలో ప్రవేశించారు. అక్కడివారు అడవి జాతికి చెందినవారు. వాళ్ళు చాలా మొరటుగా వున్నారు. మనుషులు చాలా వికృతంగావున్నారు. వారువుండే విధానం రూప వికృతం వర్ణించనలవికాదు. రాజసేవకులు వారలను చూసి ముందు నలుగుర్ని తునాతున కలుగా నరికేశారు. నరికిన అడవి మనుషులను చూసి మిగతావారు భయంతో ఎవరిదారినవారు పరిగెత్తారు అడవి మనుషులు.

ప్రయాణీకులు ధైర్యంను కూడదీసుకున్నారు. ఓడను దిగారు. తీరప్రాంతంలో తిరుగుతున్నారు. అరణ్యం అంతా గాలించారు. లేళ్ళను దుప్పులను వేటాడి చంపి కాల్చితిన్నారు.



మంచిపగడాలు, జవ్వాజి, పునుగు, యాలకులు, లవంగాలు, జాజి కాయ, జాపత్రి మొదలగు సుగంధ ద్రవ్యాలు అధికంగా సమకూర్చుకొని తిరిగివచ్చి ఓడలో ప్రవేశించారు.

కీచక ద్వీపం చేరిన ఓడ తిరిగి బయల్దేరి యెటువంటి ప్రమాదం జరగకుండా ఘోటక ద్వీపాన్ని చేరింది.

హాటక ద్వీపంలోని కాంశ్యనగరంను పాలించేది విజయశేఖరవర్మ. విదేశీయులను గౌరవించడంలో ఆయన ఘనుడు. అదేవిధంగా ఓడలో వచ్చిన సుధాకరునికి తదితరులకు గౌరవ పూర్వకమైన ఆహ్వానాలు అందించాడు విజయశేఖరవర్మకు అపరిచితుడు అయిన సుధాకరుని ఆనాటి సాయంత్రం రాజునకు పరిచయం చేయడం జరిగింది.

"మీరు వచ్చినపని" రాజు అడిగెను. మర్యాదపూర్వకంగా కరస్పర్శచేసి–

"మహారాజా ! వీరు మణి ద్వీపంనందున్న వజ్రపురాధీశ్వరులు చంద్ర పురాధీశ్వర, చంద్రవర్మకు ఏకైక పుత్రుడు వీరి పేరు సుధాకరుడు. యువరాజుల వారు. మొన్ననే మా జయసేన మహారాజుగారితో ఆత్మీయ బంధువులు అయినారు. వీరిని స్వయంగా మాకు అప్పగించి మీవద్దకు పంపారు. తమరు దయతో వీరితో మాట్లాడగలరు అని చెప్పి కీచక ద్వీపం నుండి తెచ్చిన సుగంధ ద్రవ్యాలను అమ్ముకునేందుకు వెళ్ళారు వర్తకులు.

అనంతతరం మహారాజు సుధాకరుని యోగక్షేమాలు అడిగాడు. తదుపరి అతను వచ్చిన ముఖ్యమైననటువంటి పనేమిటి ? అని అడిగాడు. ఆ సమయంలో తనరెండవ ప్రశ్నను ఆయనకు వివరించి చెప్పాడు సుధాకరుడు.

అతను అడిగ్గిన ప్రశ్నకు జవాబును యీ విధంగా విశదీకరించాడు మహారాజు విజయశేఖర వర్మ.

# సుధాకరుడు అడిగిన రెండో ప్రశ్నకు సమాధానం

విషాదపురంను పాలించే యువరాజు కేదారగుప్తునకు మాకు గతంలో వైరంవుండేది. దుష్టచతుష్టయం వంటి నలుగురు మంత్రులు కేదారగుప్తుని వద్దవున్నారు. ఆ మంత్రులు కుట్రలు పన్నడంలో ఘనులు. యుద్ధాలు సాగించి రక్తపాతం కలిగించారు. జననాశనంచేయుడం మా పని అయింది. అది మాకు అలవాటు అయింది. మా నగరంలో ఆడపిల్లలను బలవంతాన ఎత్తుకొని వెళ్ళి వేశ్యా గృహాలలో విక్రయం చేయడం, రాజ్యానికి సంబంధించిన పల్లెటూళ్ళమీద పడి దోచుకోవడం అలవాటయింది. సరిహద్దు రాజ్యాలు వారికి మనంమనం పోరాడటంభావ్యంకాదని రాయబారులనుపంపాము. వారుమనతరుపున పంపినవార్నిఅవమానపర్చి పంపినందునా రాజధర్మంనుపాటించియుద్ధం చేయక తప్పలేదు మాకు. మందీమార్బలంను వెంటపెట్టుకొని విషాదపురం ముట్టడించే టందుకే వెడుతున్న మేము అడవిలో మజిలీచేశాం. ఆ సమయంలోనే జడలు ధరించి విభూదిరేకలుదిద్ది, రుద్రాక్షరమాలలుఅలంకరించుకొని కాషాయిబట్టలు ధరించిన ఒకసన్యాసి మావద్దకు వచ్చాడు. అయన నిజవైఖరీ తెలియక ఆయనకు సకల మర్యాదలు చేశాం. ఉచితాసనంపై అలంకరింపచేశాం.

అనంతరం ఆ సన్యాసి నాముఖంలోకి సూటిగా చూశాడు “రాజా ! నిన్ను విజయలక్ష్మి వరించనున్నదిఅన్నాడు” అతను “అయ్యా ! మీ నోట పలికిన ఆమాటను విజయం చేకూర్చగలదన్న నమ్మకం యేర్పడింది. విజయ శంఖం మేము పూరించినట్లయితే మీరు కోరింది యిస్తాము అన్నాను. నేను అయితే యీ రక్షరేకును నీవద్ద వుంచుకొనమని ఒక తాయత్తును నా చేతికిచ్చాడు. నేను అనందించాను. ఆతాయెత్తును కళ్ళకు అద్దుకొని చేతికి ధరించబోయాను. దానిని అతను అందుకున్నాడు. అనంతరం దానిని ఆయనే తీసుకుని కళ్ళకు అద్దుకుని నా కుడిచేతికి కట్టాడు. ఆ వెంటనే ‘శుభం భూయాత్’అని దీవించాడు.



“ఈ తావీదు గురించి తన అభిప్రాయం” అని అడిగాడు.

ఆ తక్షణం ఆయనచిన్నగా నవ్వాడు. “విజయశేఖరమహారాజా నేను మహిషాషుర మర్ధనీదేవి ఉపాసకుడను నా పేరు హటయోగీంద్రుడు. యీ తాయెత్తును దేవి ముందుంచి రోజు ఒక్కింటికి లక్ష చొప్పున మంత్ర పటనం చేయమని మహామహిమగల యంత్రం యిది. దీనిని ధరించిన వారికి యుద్ధంలో అపజయం వుండదు. కీర్తివంతుడు అవుతాడు ఒకనాటి రేయి దేవి నా స్వప్నంలో కనిపించింది. హటయోగీ నీ శక్తినంతా ధారపోసి రూపొందించిన ఆ తాయెత్తు నీదగ్గరుండరాదు. నీవు సన్యాసివి లోకకళ్యాణం కోసం ఉపయోగించాల్సిన ఆ తాయెత్తును ధర్మపరుడైన ఏ మహారాజునకైన యిచ్చినయెడల ప్రజా క్షేమం జరుగుతుంది. రాజాదరణ పొంది రాజుక్షేమము, ప్రజాక్షేమము కోరడము ధర్మమైన పద్ధతి అని చెప్పింది దేవి! ఆ మాటలు సమంజసమే అని నాకు అనిపించింది. దీనిని ధరింప అర్హులు ఎవరు అని ఆలోచించగా మీరే అర్హులు అని అందరూ అనడంతో ఆ రక్షా రేకును తమకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఈ దేవీ పీఠం ఇక్కడ ఎక్కడ వుంది” అని అడిగాను రాజు.

మీరు యుద్ధంలో విజయం పొందివచ్చాక నేను ఎక్కడవుంటే అక్కడే దేవీ పీఠం వుంటుందని అన్నాడు. ఆయన ఆంతర్య గ్రహించిన నేను అది అలాగే అన్నాను. తదుపరి ఆ సన్యాసికి అక్కడనే తాత్కాలికంగా నివాసం యేర్పరచి ఆయన ఉపచర్యకోసం కొంత మంది సేవకులని నియమించాను. ఆ స్వామితో నేను విజయుడనై తిరిగివచ్చేటప్పుడు తమర్ని నా వెంట నగరానికి తీసుకునివెడతానని చెప్పాను. ఆ మరుక్షణం యుద్ధానికి వెళ్ళి విషాధ పుర కోటను ముట్టడించాను. యుద్ధం చాలా భయంకరంగా సాగింది. అయినప్పటికి కేదారగుప్తుని ప్రవర్తనలో పరివర్తన కలగలేదు. దుష్టస్వభావం బయట పెట్టుకున్నాడు. దుర్మార్గపు ఆలోచన పెరిగింది. నలుగురు మంత్రులు ముసుగులు ధరించి అర్ధరాత్రి సమయంలో మా ఆయుధగారాన్ని, ధనాగారాన్ని

దోచుకునే తలంపుతో మా సైనిక శిబిరాల్లో ప్రవేశించారు. అక్కడున్నవాళ్ళ నోళ్ళు నొక్కి చంపేసారు. ఆ సమయంలో మెలకువగా వున్న మా దళాధిపతులు చప్పిడి విన్నారు. లేచిచూశారు. ఆ వచ్చిన వారిని బంధించారు.

తెల్లారు తుండగానే కేదారగుప్తుని మంత్రులతో సహా బంధించబడగా ఆ వార్త విషాదపురం నలువైపులా వ్యాపించింది. అనంతరం మా పరివారం వెంటనే రాజకోటలో ప్రవేశించారు. రాజు అంతఃపుర స్త్రీలను, మహారాణినికూడా బంధించి వచ్చారు. నిషాదపురాధీశ్వరుడు నన్ను చూసి సిగ్గుపడ్డాడు, తలవంచుకున్నాడు. నేను వానిని పలుకరించాను.

"మహారాజా! ఇంతటి పొరపాటు పనిని ఎందుకు చేశావు. నీవంటి వారు చేయవలసిన పనేనా ఇది. ధర్మాన్ని పాలించే దైవం మరొకడున్నాడనే ఆలోచనకూడా నీకులేకపోయింది కదా!" అని మందలించాడు కేదారగుప్తుడు సిగ్గుతో "ప్రభూ! నేను చేసింది పొరపాటే కాదనను. నన్ను క్షమించమని నిన్ను అడగలేకపోతున్నాను. చచ్చిన పామునే ఇంకా చంపడమెందుకు?" అన్నాడు.

ఆ తక్షణం నాగుండెల్లో జాలి కరుణ కలిగింది. నామనస్సు కరిగి పోయింది. అలాగని వెంటనే విడిచిపెట్టడం కూడా మంచిపద్ధతి కాదని యోచించాను. "సరే! రాజా! జరిగిపోయినదానికిగురించి చర్చించడం అనవసరం మార్గంలో మా గురుదేవులు హటయోగేంద్రులు వున్నారు. వారిని కలుసుకొని కాంశ్య నగరానికి వెడదాం. ఆ తదుపరి ప్రశాంతంగా సంప్రదించుకుని ఒక నిర్ణయానికి వద్దాంఅన్నాడు. ఆ తదుపరి నేను దారిలో వున్న సన్యాసిని కలుసుకొని కాంశ్య నగరం వెళ్ళాను.

ఆ తదుపరి మా మొదటి సేనాధిపతిని పిలిచాను. కేదారగుప్తుని ఆయన మంత్రులతో సహా మన రాజ్యాంగ విషయాలు గురించి చర్చించుకునేటందుకు ఆలోచనామందిరంల్లోనికి తీసుకు రండి" అని చెప్పాడు మహారాజు. ఏవిధంగానైన వారు శత్రువులు! మోసగాండ్రు అయినందున వాళ్ళను నమ్మకూడదు. జాగ్రత్తగా గమనించుతూ వుండండి! వారి వలన పొరపాటు జరిగిన పక్షంలో వెంటనే వారిని చంపేటందుకు తగిన ఆయుధాలను ధరించివెళ్ళమని రాజ భటులను యేర్పాటు చేయండి" అని చెప్పాడు మహారాజు.


జయశేఖరవర్మ కేదారగుప్తుని బంధించుట

జరుగనున్న ఆ సమావేశానికి ఆ యోగిని పెద్దగా నియమించాడు.

యోగేంద్రా! కేదారగుప్తుడు మనకు శత్రువులే అనవచ్చును. వీరు ప్రస్తుతం ఖైదీలుగా పట్టుపడినారు. చేజిక్కిన వారిని సంహరించేటందుకు నా మనసు అంగీకరించదు. మీకు ఆవిషయంలో యేది ధర్మమని తలచిన ఆ విధంగానే చేయండి! ఆయనకే బాధ్యతను అప్పగించి వానికి అవసరమైన ధనాన్ని బలగాన్ని సమకూర్చాను అన్నాడు విజయశేఖరవర్మ.

స్వాములవారు వారి నివాసమునకు దగ్గరనే ఆశ్రమము ఏర్పరచుకున్నాడు. ఆ ఆశ్రమంలో మహిషాషుర మర్దని పీఠాన్ని కూడా ఏర్పరచుకున్నాడు. ఆశ్రమం చుట్టూ ప్రాకారం నిర్మించబడింది. మంత్రులుగాని రాజుగాని ఒకరికొకరు కనపడరాదు. మాట్లాడుకొనరాదు. వారి చుట్టూ రాజభటులు కావలి వున్నారు. యోగి మాత్రం మందిరంవద్దకు పోయి మాట్లాడేందుకు అవకాశము వుంది. ఈ విధముగా ఏర్పాటు చేయబడింది ఆ ఆశ్రమం. ఆకట్టుబాట్లకు నేను సంతోషించాను. యోగీంద్రులు నన్ను చూచి 'రాజా! వారికింకా అహంకారం చావలేదు. మరికొంత కాలం జరిగితేనేకానీ వారిలో మార్పు సంభవించదు. నేను మరల హిత బోధలు చేసి మంచివారుగా మారుస్తాను అంతవరకు నీవే విషాదపురంను పాలించుతూవుండు"! అని చెప్పాడు సన్యాసి.

ఈ విధంగా ఆరు మాసాలు జరిగిపోయినాయి. అంతా ప్రశాంతంగానే వున్నది. ఒకనాడు తెల్లవారకముందే హటయోగి మునీంద్రుడు, కేదారగుప్తరాజు, రాణి ముగ్గురూ పారిపోయారు. యీవార్త దావాలంలాగా అంతఃపురంలోనూ నగరంలోనూ తెలిసిపోయింది. అందరం వెళ్ళిచూశాం. ఆశ్రమంలో ఒక్క పీఠంమాత్రం వుంది. రాజదంపతులున్న వాకిలి తెరిచివున్నది. ఆ ప్రాంతంలో కావలి వున్న రాజభటులు అందరూ స్పృహలేకుండా మత్తులో పడివున్నారు. మంత్రులు నలుగురూ అక్కడే పడి వున్నారు. వాళ్ళను, అడిగితే వారు తమ కేమీ తెలియదన్నారు. అంతా అయోమయంగా వుంది.



# పతాకశేన మహారాజు

మహర్షి గొప్పవాడని ఆయన ప్రజలపట్ల చేస్తున్న పనులనుబట్టి బాగా ప్రచారం అయింది. ఆయన్ని ప్రజలు భగవంతునిగాఎంచి ఆరాధించుతున్నారు. ప్రజల సంతోషానికి ?విజయశేఖరవర్మ యాత్రికుల సౌకర్యార్థం కొన్ని వసతులు కల్పించాడు. అయితే యోగిరాత్రి సమయాల్లో యెవరూరాకూడదని, వచ్చినవారు అక్కడ వుండరాదని ఆంక్షపెట్టాడు. ఆయన చెప్పిందే అనుసరించారు ప్రజలు.

కేదారగుప్తునకు జ్ఞానబోధలు చేయడానికి అనే నెపంతో రాకపోకలు ఎక్కువ చేశాడు మహర్షి. పతాక సేనుని హటయోగి చెప్పుచేతల్లో వుంచుకొని కొత్త మంతనాలు జరుపుతున్నారు. ఈ సంగతి విజయశేఖరరాజు గుర్తించలేక పోయాడు. అందుకు కారణం హటయోగి మీదున్న ఆయన నమ్మకమే కారణం.

"పతాక సేన మహారాజ! మనం ఎవ్వరూ పుట్టని సమయంలో అంటే వందసంవత్సరాల నాటి మాట యిది. ఆ కథనుమీకు వివరించుతాను! విను యీ హాటక ద్వీపంను పాలించినవారు నా పూర్వీకులు. ఆ సమయంలో మణిశేఖరడనువాడు విజయశేఖరవంశానికి చెందినవాడు. అప్పుడు ఇతను వచ్చి అంతఃపుర పరిచారకుడిగా ప్రవేశించాడు. అతను నటించే కపట రాజభక్తికి రాజులు ఆదరించారు. అతన్ని తన శ్రేయోభిలాషి గావించాడు. ఆ ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధం పెరిగింది. ఆ సమయంలో సింహాసనం చేజిక్కించుకునేందుకు మణిశేఖరుడు కుట్ర పన్నాడు. ఒకప్పుడు పతాకశేనుడు పుణ్యక్షేత్రాలు తిరిగి వచ్చేందుకు ప్రయాణమై వెడుతూ నమ్మకం మీద పరిపాలించే బాధ్యతను సంబంధమైన ప్రజల శ్రేయస్సును తను వచ్చేవరకు చూడమని ఆ బాధ్యతను అతని మీద పెట్టి వెళ్ళాడు. ఆ సమయంలో పాలనాధికారంను కొంతవరకు గుప్పెట్లో పెట్టుకున్న మణిశేఖరుడు కొంతమంది అనుచరులను యేర్పరచుకున్నాడు. దేవుని ప్రసాదంలో విషం కలిపి రాజమందిరంనకు పంపించాడు. అప్పటికి తీర్థయాత్రలకి వెళ్ళినరాజుతిరిగివచ్చాడు. విషపూరిత

మైన ఆహారం తీసుకోవడంతో మహారాజు, భార్యా బిడ్డలూ చనిపోతుండగానే ఆ సమయంలోనే మరికొంత సేనను నియమించి రాజకుటుంబానికి అపకారం తలపెట్టిన కొందరు రాజోద్యోగులను బంధించి కారాగారంలో వేయించాడు. పురప్రజలను ఒకచోట చేర్చాడు మణిశేఖరుడు రాజకుటుంబం మీద తనకు ఎంతో భక్తివుందని జరిగిన ఘోరంలో తనకు యేవిధమైన ప్రమేయమూ లేదని తీయని మాటలతో నమ్మించాడు పతాక సేనమహారాజు కుటుంబ సభ్యులు మరణించారు.

అతని కల్లబొల్లి మాటలు విన్నారు. ఇంకా ఎవరో ఎందుకు మీరే మా ప్రభువులు కావాలి" అన్నారు ప్రజలు యేకకంఠంతో! ప్రజాకోరిక మీద కాంశ్యపు నగరానికి రాజయ్యాడు మణిశేఖరుడు ఆ సందర్భంలో పతాకసేన మహారాజు కుటుంబంతో సహా మరణించినందున కపట ప్రేమాభిమానంను చూపించాడు మణిశేఖరుడు. వారసత్వపు హక్కుగా విజయశేఖరునకు ఈ విధంగా రాజ్యపాలన దక్కింది ఇన్ని ఘోరాలు చేసి సింహాసనం చేజిక్కించుకుని ఈనాటికి పాలన సాగిస్తున్న యీ కాంశ్యనగర సింహాసనాన్ని తిరిగి చేజిక్కించుకోవాలన్న పట్టుదల నాలో వుంది. సింహాసనం చేజిక్కించుకునేందుకే దెబ్బకు దెబ్బ కొట్టాలన్న ఆలోచనతో ఇక్కడ హటయోగిగా నేను ఇక్కడ చేరింది వారి మీద పగతీర్చు కునేందుకు కాని వాళ్ళకు సహాయపడేటందుకు కాదు. నాకు నీవు సన్నిహితుడవు కావున రహస్యంగా నీవు 'ఉ'అంటే చాలు ఈ కాంశ్యనగరమే కాదు ఈ హాటక ద్వీపం అంతా నీకైవసం అయ్యేటట్లు చేయగలను." అని చెప్పాడు యోగి.

"పతాకసేన వంశీయుడవు నీవు! అంగబలం లేకపోయెనని భయపడకు అన్నిటా ఎత్తుకు పై ఎత్తువేసి తెలివిగా నీ వంశీయుల రాజ్యమును తిరిగి నీకు అప్పగించుతాను" అన్నాడు యోగి.

కేదారగుప్తుని మనస్సులో ఆశాదీపం వెలిగింది. ఆలోచిస్తూనే "మీ మాటల్ని నేను నమ్మవచ్చునా!" అని అడిగాడు "నమ్మితేనే మనద్దరికీ మేలు జరుగుతుంది" అన్నాడు యోగి.



"ఇప్పుడు నన్ను మీరు ఏం చేయమంటారు"! అడిగాడు కేదారగుప్తుడు.

"ఇక్కడి నుండి పారిపోమ్మంటున్నాను" అని చెప్పారు యోగి.

కేదారగుప్తుడు కొద్దిసేపు ఆలోచించాడు. యోగి చెప్పినట్లే చేయ నిర్ధా రించాడు. తనకు రాజ్యం వస్తుందని చెబితే అనుమానాలతో అనుభవించలేక పోవటం ఎందుకని అనుకున్నాడు.

ఆ వెంటనే యోగి మాటలు నమ్మిన కేదారగుప్తుడు భార్యతో సహాతెల్ల వారేసరికి అంతర్ధానమైనాడు. ఆ దంపతులే కాదు వారితో పాటు హట యోగి కూడా మాయమయ్యాడు.

## తప్పించుకోపోయిన రాజ దంపతులు

"రాజా! యేర్పాట్లు అన్నీ బాగున్నాయికదా" అవన్నీ నాచేతిలో వున్నాయి. నా అడుగులకు మడుగులొత్తే అనుచరులున్నారు. వారిని యిక్కడ వుంచాను! వారిలో నీకు సన్నిహితులు వున్నారు. నేను యేది చెప్తే దాన్ని తక్షణం అమలు చేస్తారు వారు. నీవుకూడా నేను చెప్పినట్లు చేయాలి. అంటే నేను పిల్చినప్పుడు నా వెంట రావాలి అనగా కేదారగుప్తుని మనస్సు పూర్తిగా హటయోగి ఆధీనం అయింది. అంతలో అతనికి ఒక అనుమానం వచ్చింది.

"యతీంద్రా! మీ సాయంతో నేను ఎక్కడికైనా తప్పించుకుని వెళ్ళగలను కాని నా భార్య ఇక్కడనే చిక్కుపడిపోతుంది. ఆ రాజ కింకరులు ఆమెను బంధించగలరు. నాకగురించిన వివరాలు చెప్పనందుకు ఆమెను చెరపట్టి తీసుకుపోగలరు. రాజభటులు అనగానే ఈ అనుమానంకు హటయోగి గర్వంతో చిన్నగా నవ్వాడు" కేదారగుప్తా! ఆ మాత్రం ఆలోచించకుండా ఇంత దూరం వచ్చానా ? ఆమెను ఇక్కడే వుంచు "అంటే యేంచెప్తారు ?" అడిగాడు కేదారగుప్తుడు.

"యిప్పుడు చెప్పకూడదు"! హటయోగి అన్నాడు.

" అయ్యా! తమరూ నా క్షేమం కోరిన వారు కదా! ఇప్పుడు నా కుటుంబ రహస్యం చెప్పరాదా" అని అడిగాడు కేదారగుప్తుడు.

"మీరంతగా అడుగుతున్నారు కనుక చెప్తున్నాను. తొందరపడి నన్ను అపార్థం చేసుకోవద్దు" అన్నాడు యోగి.

కేదార గుప్తుడు మౌనంగా హటయోగిని చెప్పమన్నట్లు చూసాడు.

"నిజంలో కన్నా అబద్ధంలో రుచి ఎక్కువ! విజయశేఖరుడు కుట్ర నాటకం ఆడుతున్నాడు. ఆ నాటకంలో మనం అంతా పావులుగా ఉపయోగించుకోవాలని తలచాడు. అతని ఆటలు సాగనివ్వమని ఆయనకి తెలియదు. అతని చెప్పుచేతల్లో వుండివుంటే నమ్మకం మీద మరోనేరంను మీకు చుట్టి ప్రజల చేత ఛీఛీ" అనిపించినా అనిపించగల ఘనుడు. అప్పుడు నీభార్యకు యెటుచూసినా, యే ఆధారం లేకుండా పోతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే నీ భార్య రూపసంపద విజయశేఖరునికి నచ్చింది. ఆమె పొందు కోరుతున్నాడు. నీవు దూరం అయితే మీ ఆవిడ ఒంటరిది అవుతుంది. అప్పుడు అతను అవలీలగా ఆమెను వశపర్చుకుంటాడు. నీ భార్యమీదున్న కోరికను అనుసరించి మీరు లొంగిపోయినా మిమ్మల్ని ఏమీ చేయకుండా మంచిగా వున్నట్లు ప్రయత్నిస్తూంటాడు. మిమ్మల్ని కష్టాలు పాలు చేయడం లేదు అంటే, నీ భార్యను పొందాలన్న కోరికే కారణమని చెప్పక తప్పదు.

యోగి మాటలు కేదారగుప్తుడుకి పూర్తిగా తలకు ఎక్కినాయి. ఆయన తన శ్రేయోభిలాషిగా పూర్తిగా విశ్వసించాడు.

## యోగి ఆడిన నాటకం

ఒకనాడు మత్తుమందునుపయోగించి వాళ్ళ వద్దనున్న పరివారం అంతటినీ స్పృహతప్పించాడు. అంతేగాక, తను రహస్యంగా రాజుదంపతులున్న భవంతికి వెళ్ళాడు. తలుపులు తట్టాడు. రాజు కేదారగుప్తుడు తులుపులు తెరిచాడు. 'ఉపద్రవం ముంచుకువస్తుందని' చెప్పి అప్పటికప్పుడే కేదారగుప్తునీ ఆయన భార్యను మరికొద్ది మంది భటులను వెంటబెట్టుకొని ఆ రాత్రికి రాత్రే



అక్కడి నుండి మాయమైన హటయోగి తెల్లవారే సరికి వారు పారిపోయిన సంగతి మహారాజునకు తెలియడము వారి కోసం వెతికించడం జరిగింది. పారిపోయిన కేదార గుప్తుడు దంపతులు హటయోగి కనిపించలేదు.

పారిపోయిన కేదారగుప్తుడు హటయోగి రాణి తదితరులు మహా రణ్యంలో ప్రవేశించారు. ఎండ తీవ్రతా అధికంగా వుంది. వారు ప్రయాణించి బాగా అలసిపోయారు. పెద్ద మర్రి వృక్షం నీడన సేదతీర్చుకునే నిమిత్తంగా కూర్చున్నారు. అంతదూరం కీకారణ్యంలో నడిచివెళ్ళిన వారలకు యే ప్రమాదం లేదనీ యెవ్వరూ తమను గుర్తించలేరని అనుకున్నారు. ఎప్పుడు నడిచి యెరగని రాణి రత్నప్రభకాళ్ళు నొప్పి చేసి బాధపడుతున్నది. అప్పుడు హటయోగి జాలిని అభినయిస్తూ "రాజా! మీ అందరికన్నా రాణి చాలా అలసిపోయిందని ఆమె స్తితి చెప్తున్నది. మనం చాలా దూరం వచ్చాం కదా! ఇచటనే వుందాం ఒకటి రెండు రోజులు. నేను నీకుక ధనం ఇస్తాను అంటూ కొంత ధనం ఇచ్చాడు. నీవు ఆ భటులను వెంటబెట్టుకొని వెళ్ళి వంటచేసుకునేందుకు అవసరమైన సరుకులు ఇక్కడకు దగ్గరలోనేవున్న పల్లెకు పోయి పట్టుకురమ్మన్నాడు. వంట చేసుకొని భోజనాలు ముగించిన అనంతరం తిరిగి ప్రయాణం అయి వెడదాం అన్నాడు" హట యోగి అతను ఇచ్చిన పది వరహాలూ లెక్కపెట్టుకుని సరుకులు తేవటానికి కదలివెళ్ళాడు కేదారగుప్తుడు. అక్కడ వారితో వున్న సేవకులు రాజును అనుసరించారు. యోగి బయల్దేరి స్నానానికి వెళ్ళి వచ్చాడు. అతను వచ్చేసరికి రాణి నిద్రపోవడం, లేవడంకూడా అయిపోయిది. అంతట సాధు రాణికి ఏమిఏమిటో మంచి మాటలు చెప్తున్నాడు రాణి శ్రద్ధగా వింటున్నది. ఆమెకళ్ళుభర్త రాకకోసం నిరీక్షిస్తున్నాయి. రాణి చూపుల్లోని భావాన్ని అర్థం చేసుకొని "రాజు ఇంకారాలేదే" అని మాత్రం అంటూ మళ్ళీ తన ధోరణిని సాగించాడు.

కేదారగుప్తుని వెంట వెళ్ళిన సేవకులు వచ్చారు. "బాబూ, ఘోరం జరిగిపోయింది. రాజుగారు మేమూ వెడుతున్నాం. ఆ ప్రాంతంలో పొదలచాటున దాగివున్న పులివచ్చి రాజుగార్ని శరీరంఅంతా కొరికింది. ఆయన శరీరంను పీక్కునితింటోంది. ఆందోళనబడి ఎలాగో తప్పించుకుని పారిపోయివచ్చాము.



యోగి రాణితో మాట్లాడుతూ ఆమె మీద తనకు మక్కువ ఉన్నట్లు చెప్పాడు



అంతక్రితమే ఎవరోకోయవాళ్ళురాజునిపట్టుకుని పులినితరిమేశారుకొన ఊపిరితో వున్న రాజును కోయవాళ్ళు తీసుకుని వెళ్ళారు. అని అన్నాడు సేవకుడు.

అతని మాటలు విన్న రాణి ఒక్కసారిగా కుప్పకూలి మూర్ఛపోయింది. ఆ వెంటనే నీళ్ళుతెప్పించి ఆమె ముఖాన చల్లాడు. తెలివివచ్చింది మహారాజునకు మృత్యుభయం లేదు. నా అంతటివాడిని మీ అండవుండగా మీకేమి భయం ! ఇంతకీ మహారాజు ఎక్కడున్నారు ?" అడిగాడు యోగి. కోయవాళ్ళు స్పృహ తప్పివున్న రాజునకు చికిత్సచేస్తున్నారు. ప్రాణభయం లేదన్నారు" సేవకుడు అన్నాడు.

యోగి, రాణి, ఆసేవకుడు ప్రయాణమై వెడుతున్నారు. అది అడవిచీకటి పడుతోంది. "ఎక్కడ కోయవాళ్ళున్నారు?"అన్నాడు యోగి. మనం దారితప్పాము, ఈ రాత్రి ఎక్కడయినావుండి రేపు ఉదయం వెలుగులో ఆవూరు తెల్సుకుంటాను." అని చెప్పాడు సేవకుడు.

అక్కడ కొండగుహవుంది. ముగ్గురూ ఆగుహలోనికి వెళ్ళారు. సన్యాసిని రాణినీ గుహలోవదిలి సేవకుడు బయటకి వెళ్ళాడు. అప్పుడు హట యోగి రాణితో మాట్లాడుతూ ఆమెమీద తనకు మక్కువ వున్నట్లు చెప్పాడు. హటయోగి నీచ ప్రవర్తనను అర్థంచేసుకుంది రాణి. ఆమెను తన వశంకమ్మని కోరాడు. ఆమెబ్రతుకు అంతనీ ప్రాణంగా చూసుకుంటానన్నాడు. ఆమె అతని వైఖరిని అర్థంచేసుకుంది. కాదనక అంగీకరించింది. దైవప్రార్థన అయినాక వశం అవుతానంది. యోగి ఆనందించాడు. తను స్నానంచేసి వస్తానని నదికివెళ్ళాడు. అతన్ని నమ్మకంగా గుహద్వారం వరకూ సాగనంపింది. ఆయన కంటికి దూరమయ్యే వరకూ అటే చూసింది. ఆ తక్షణం ఆమె ఎటో వెళ్ళిపోయింది.

అడవి ప్రదేశం, ఓపిక ఉన్నంతవరకు నడిచింది. యింక అడుగుతీసి అడుగువేయలేక తూలిపడింది. అప్పుడే 'రాణీ' అన్నది పురుష గొంతు. ఆమె తేరుకుంది. ఆ గొంతు పరిచయమున్నదే. కళ్ళుతెరిచిచూసింది. పిల్చింది తన భర్త! ఉప్పొంగే ఆనందంతో ఇద్దరూ గాఢాలింగనం చేసుకున్నారు. జరిగినదంతా వివరించింది. సన్యాసి దుర్బుద్ధికలవాడని, వాడిని నమ్మరాదనీ చెప్పింది రాణి.

అప్పుడు కేదారగుప్తుడు ఇలాఅన్నాడు. సేవకుడు నను వెంటపెట్టుకుని వెడుతూ దారితప్పించాడు, అక్కడ తనని వుండమన్నాడు అక్కడినుండి కదిలి వెళ్ళేందుకు వీలుపడదనిఅన్నాడు. ఆగూడెంపెద్ద అతని పేరు పులికేతి ! వాడు ఆగూడానికి అధిపతి. ఆ గూడెం హటయోగి అజమాయిషీలోనే వుంది. అతను నన్ను అక్కడినుండి కదలనీయడంలేదు. నాకు కోపం వచ్చింది. అక్కడే అందు బాట్లోవున్న కత్తినిఅందుకొని ఆ కేతిగాడి తలను నరికెశాను. దాంతో ఆ గూడెం ఆడమగ అందరూ కలిసి హటయోగి గురించి వాడి మనిషి అయిన పులికేతిగాడి గురించీ చెప్పారు, గూడెంవాళ్ళను బాధలనుండి విముక్తుల్ని చేసినందుకు ఎంతో సంతోషించి కేదారగుప్తరాజును గూడానికి అధిపతిగా వుండమని కోరారు. యోగి కథను వివరించాడు. భగవంతుడు దయామయుడు యేదిఏమైనా యిబ్బందీ లేకుండా మన ఇద్దర్నీ ఒకచోటునకు చేర్చాడు అన్నాడు రాజు.

తదుపరి ఆ ఇద్దరూగూడెంకు వెళ్ళారు. అక్కడ నుండి మారువేషాలు ధరించి విజయశేఖర మహారాజు వద్దకు వెళ్ళాడు. తమ తప్పును ఒప్పుకున్నాడు. హటయోగి చరిత్రను విశదీకరించాడు. అతనుచేసిన దురంతం విశదీకరించాడు. జాలిహృదయం కలిగి విజయశేఖర మహారాజు వారలను క్షమించాడు. అందరూ కలిసి హటయోగిని వెదికేనిమిత్తం వెళ్ళారు. కానీ హటయోగి దొరకలేదు.

"సుధాకరా! ఇది జరిగినది. బహుశా ఇది నీ రెండవ ప్రశ్నకు సమాధానం అయివుండవచ్చును. అతను సరైనమునికాదని వక్రబుద్ధికలిగిన నీచుడు అని అందరికీ తెలిసిపోయింది.

విజయశేఖర మహారాజా మీరు చేసిన సహాయం మరువరానిది. మూడో ప్రశ్నకు సమాధానం రజిత నగరంలో వున్నట్లు తెలిసింది. ఆ రజిత నగరం ఎక్కడుంది. అక్కడికివెళ్ళే విధానం యేమిటి ? అ వివరాలు కావాలి మహారాజా అని అడిగాడు, సుధాకరుడు. విజయశేఖర మహారాజు ఆలోచనలోపడ్డాడు. అతని మంత్రి బుద్ధి సాగరుడు సుధాకరుడు అడగడం విన్నాడు. మహారాజా ఈ రజిత నగరం ఎక్కడుందో తెలియదు కానీ, అక్కడకు చేరేటందుకు ఉపాయం



చెప్పగలను. ఇక్కడికి ఉత్తరదిశగా చాలా దూరం అనగా నూటయాభై యోజనాలు వెళ్ళాక పెనుగుట్టల కొండ కనిపిస్తుంది. దానిమీదపాముల పడగ, అక్కడికి దగ్గరలో నాగు అల పొదవుంది. అక్కడినుండి తూర్పుగా పదిఆమడ దూరాన మంత్రాల మట్టివున్నది. పడమర దిశగా భూమిలోనికి దిగిపోతే శిలావేదిక కనిపించుతుంది. ఆ శిలావేదిక మీద కూర్చున్న తపస్విని అడిగితే అన్ని వివరాలూ చెప్పగలరు అని చెప్పారు మంత్రి.

ఆవెంటనే విజయశేఖర మహారాజు అక్కడికి వెళ్ళేందుకు అవసరమైన డబ్బు యిచ్చి ఆశీర్వదించి పంపాడు.

# మూడవ ప్రశ్నకు సమాధానం

కాంశ్య నగరం నుండి బయలుదేరిన సుధాకరుడు వృద్ధ మంత్రి చెప్పిన ప్రకారం మరునాటికే గమ్యస్థానం చేరుకున్నాడు. అక్కడ శిలావేదికమీద మహర్షి అంటే ఆవ్యక్తి మహర్షిలాగా లేదు. తలమీద చిందరవందరగా పడివున్నబిరుసు బారిన జుట్టు నుదుటన పెద్దబొట్టు మెడనిండా తావీదులు వంటిన ఎరుపురంగు దుస్తులు పక్కన ఒక చిన్న కర్రముక్క వుండడంతో అతను మహర్షి కాదేమోనన్న అనుమానం వచ్చింది. అప్పటికే సూర్యాస్తమయం అయింది. శిలావేదికను అలంకరించిన భేతాళుడు, ఏంరాకుమారా ! నిన్నంతాప్రయాణం చేసి అలసి పోయావుకదా ! నీవు నన్ను సందేహిస్తున్నావని అర్థమయింది. నిన్ను పలుకరించే అవసరంనాకులేదు! పరోపకారం పరమధర్మంఅనిపలకరించాను. నీవు పరదేశివి! నిన్ను ఆదరించి నీకుఅవసరమైన సమాధానం యిచ్చి పంపడం నా విధి. నీకు కావలసింది నీవు రజితనగరం వెళ్లేందుకు దారి కావాలి కదా చెప్తాను. ఆరోజు చీకటిపడడంతో ఆరాత్రి భేతాళుడు తన ఇంట విశ్రాంతిని పొంది మర్నాడు వెళ్ళ మన్నాడు. భేతాళుడుకి సుధాకరుడు నమస్కరించి భేతాళుడు చెప్పినట్లు చేశాడు. సుధాకరుని వెంటపెట్టుకుని తన ఆశ్రమానికి వెళ్ళాడు. అతనికి అన్ని వసతులు కల్పించమని శిష్యులకు చెప్పాడు.

ఆ మర్నాటి ఉదయం సూర్యోదయానికి ముందుగానే లేచాడు. అవసరమైన కాలకృత్యాలు తీర్చుకుని భేతాళుని [illegible], తనకు రజితనగరం దారి చెప్పమన్నాడు. అక్కడకు పచ్చినది యె[illegible]కో తెల్సుకున్నాడు భేతాళుడు రజితనగరం భయంకరమైంది. అక్కడివెళ్ళినవారు ఎవ్వరూ తిరిగిరాలేదు. నడక కూడా అడుగడుగునా ఆపదల్ని తెస్తుంది. నీవు వెళుతుంటే సరోవరం కనిపిస్తుంది. ఆప్రక్కనే పెద్ద ఎత్తున గణపతి విగ్రహం వుంది. ఆయన్ని 'కామసిద్ధి గణపతి' అని అంటారు. ఆ సరోవరంలో స్నానం చేసి ఇరవైఒక్కచెట్ల పత్రితో పూజించి బయల్దేరిన వారికి అన్ని పనులూ నెరవేరుతాయి. నీవు ధైర్యం విడనాడకు ! వెళ్ళిరా అన్నాడు భేతాళుడు.

దారిచాలా ప్రమాదకరంగా కనిపించింది ! కొంత వెలుగు, ఆవెంటనే చీకటి, ఇరుకుదారి, కొండలమధ్యనుండి ప్రయాణం. ఎక్కడికి వెళ్ళాలి ? ఎంత దూరంవెళ్ళాలి ? అనేదానికిజవాబులేదు. అతను ముందుకి వెడుతూనే వున్నాడు. చాలా సేపటికి తను అనుకున్న గమ్యస్థానానికిచేరాడు. ఆ ప్రదేశం సుధాకరునకు ఎంతో నచ్చింది. కొంచెం సేపు ఆనందించాడు అక్కడే కూర్చుని, తర్వాత కర్తవ్యం గుర్తుకు రావడంతో తిరిగి బయల్దేరాడు. తర్వాత సరోవరం. అది మరీ ఆకర్షణగా కనిపించింది. నీటిలోకి దిగేటుందుకు మెట్లున్నాయి. దాని ప్రక్కన గణపతి విగ్రహం వుంది. భేతాళుడు చెప్పిన రీతిగా గణపతిని ఆరాధించాడు. ఆర్రాత్రి అక్కడనే విశ్రమించాడు. సుధాకరునికి ఆమర్నాడు చాలా పొద్దుఎక్కిన తదుపరి మెళకువ వచ్చింది. ఆ ప్రదేశంలో తను తప్ప ఎవ్వరూ లేరు. అక్కడకొందరు జాలర్లు కనిపించారు. రజితనగరం వెళ్ళేవారు కావాలి అని అడిగాడు సుధాకరుడు. అతను అడిగింది వారికి తెలియలేదు. వారు చెప్పిన జవాబు సుధాకరునకు బోధపడలేదు. అవతలగా స్నానం చేస్తున మునిని చూపించి, వెళ్ళి ఆయన్ని అడగమన్నారు జాలరులు.

సుధాకరుడు వేగంగా అడుగులు వేసి మునికి నమస్కరించాడు. మునిస్నానం చేయడం అయినది. సుధాకరుడు సమీపించాడు. "నీవు ఎవరో నాకుతెలియదు, యీప్రదేశానికీ కొత్తవాడివి, మాఆశ్రమానికిరా!నీవు అడగవలసింది అడుగు ! నేను చేయవలసిన సహాయం చేస్తాను" అన్నాడు ఆయన.



మునితో కలసి ఆయన ఆశ్రమానికి వెళ్ళాడు. అతన్ని మర్యాదలు చేశాడుముని. "నీవు యిప్పుడు రజితనగరానికి దాపులోనే వున్నావు. సుధాకరుడు రజిత నగరం చేరే మార్గం చెప్పమని అడగ్గా ఆయన అన్నాడు.

ప్రయాణం సవ్యంగా జరిగేది కాదు బందిపోట్లు తిరుగుతూంటారు. ఈ రూపురేఖలు, వస్త్రదారణచూసి నువ్వే మహారాజువోవని నిన్ను దోచుకునేందుకు ప్రయత్నించుతారు. నీవు శుభప్రదంగా ప్రయాణించాలంటే నీవు ధరించిన రాజ దుస్తులను చిన్నమూటకట్టివుంచు. నేను యిచ్చిన కాషాయి వస్త్రాలు ధరించివెళ్ళు! నీవు సన్యాసివని దొంగలు నీజోలికి రారు !

మునీంద్రుడు చెప్పినట్లే రూపం మార్చుకొని బయల్దేరి వెళ్ళాడు. అతను రజిత నగరంచేరాడు. రజితనగరంవీధుల్లో దారితోచక, యెవర్నడిగితే తనప్రశ్నకు సమాధానమువస్తుంది ఆలోచిస్తూతిరుగుతుండగా రాజభటులు బంధించి అతన్ని రాజువద్దకు తీసుకువెళ్ళారు. రాజునుతన నేరమేమిటని అడిగాడు సుధాకరుడు.

"మాకు సన్యాసులమీద కక్షవుంది" సన్యాసి రూపంలో ఎవరున్నా బంధించి తీసుకురమ్మని ఆజ్ఞాపించాను" అందుకు కారణం ఒకప్పుడు ఒక మాయదారి సన్యాసివచ్చి మమ్మల్నిఅందర్నీ మోసంచేశాడు. మాపట్ల క్షమించరాని ద్రోహంచేసి పారిపోయాడు. అందువలన సన్యాసుల మీద నాకు పగ అన్నాడు రాజు అప్పుడు సుధాకరుడు తనగురించి చెప్పుకొని రాజదుస్తులున్నమూటను వాళ్ళకుయిచ్చాడు. వారు ఆమూటను ఊడదీసిచూశారు. జరిగింది వివరించాడు. సుధాకరుడు వజ్రపురంయువరాజని తెల్సుకొన్నాడు. ఆ వెంటనే అతన్ని కౌగిలించుకొని స్వాగతమునఆహ్వానించాడు తగుమర్యాదలతోఅతన్ని వెంటపెట్టుకొని రాజమందిరానికి వెళ్ళాడు రాజు.

సుధాకరునకు తమ పాలనగురించి, తమ కుటుంబం గురించి వివరించాడు. అనంతరం తన కుమార్తె చంద్రావతి వివాహం చేసినట్లు ఆ వివాహానికి ఎందరెందరోవచ్చిఆశీర్వదించినట్లుచెప్పాడు. ఆ వచ్చిన వారంతా వెళ్ళిపోయారు. ఆశీర్వదించారు, ఒక సన్యాసి మాత్రం వున్నాడు. వానికి వసతి సమకూర్చారు రాజదంపతులు. రాజు ఆ తదుపరి వచ్చిన మహర్షులు తిరిగి వెళ్ళినా ఆయన వుండిన కారణం చెప్పమన్నాడు రాజు.

అప్పుడా యోగి "అయ్యా ! నేను పరమేశ్వరుని ఆజ్ఞమీద మీ నగరం వచ్చాను. నేనువచ్చే సమయానికే మీ కుమార్తె వివాహం జరుగుతోంది. మంచి సమయానివచ్చాననిఆనందించాను. మీతోమాట్లాడేఅవకాశం కల్గించుకునేందుకువేచివున్నాను" అనిసాధువు అనగా "అసలు తమరు ఎవరూ" అని అడిగాడు.

రాజా ! అడగవలసిన ప్రశ్నేఅడిగావు. నేనుహిమాలయపర్వత ప్రాంతంలో నివాసం యేర్పర్చుకొని తపస్సు చేసుకుంటున్న యోగానంద మహర్షిని. నా తపస్సుకి మెచ్చి శంకరుడు ప్రత్యక్షమైనాడు ! నన్ను వరం కోరుకోమన్నాడు. అప్పుడే నేను నాకు యితరత్రా కోరికలు లేవు. నేను మోక్షం పొంది మీపాద పద్మాల సన్నిధిలో గడిపే అవకాశంను కలిగించుమన్నాను. అందుకు పరమేశ్వరుడుఅంగీకరించాడు. అయితేకొంతకాలంనన్ను భూలోకంలో వుండమన్నాడు. అప్పుడే కైలాసం చేరే అవకాశం కల్గుతుందన్నాడు. రజిత నగరంలో నటరాజు రూపం అవతరించాల్సి వున్నది. ఆరాజ్యమేలు రాజు పరమభక్తుడు, నీవు అక్కడికి వెళ్ళి రాజ ఆదరణతో దేవాలయంను నిర్మించు. అందులో నా సేవలు చేయబోతావు అప్పుడే నీవు బొందితో కైలాసం చేరగలవు" అని అన్నాడు. కళ్లుతెరిచి చూస్తే మామూలుగానే వున్నాను. అదికలని నిర్ధారణ చేసుకున్నాను. "అందుకు సాధువు అతని నోటివెంట వచ్చినమాటలు మీ అందరి మీద మత్తుమందు చల్లినట్లు అందరం ఆయనవశం అయినాము.".

యోగానందస్వామి మాటప్రకారం ఆ నగరంలో ఆయన కట్టించమని అడిగినచోట నటరాజు ఆలయంను నిర్మించడం జరిగింది. ఆ సందర్భంగా యేపని చేసినా ముందు యోగానందునకు పాదపూజ చేసి అనంతరం ఆపని చేస్తుండేవాళ్ళం. ఆ ఆలయంలోనే ఒక ప్రక్కన చిన్నచిన్న గదులు, కొన్ని పెద్ద గదులు నిర్మంచబడినాయి. విలాసభవనాలు, రహస్య మందిరాలు కూడా యేర్పడినాయ్. సర్వాధికారి యోగానంద మునీశ్వరులే! ఆలయం దినదినాభివృద్ధి చెందుతోంది.

కొంతకాలానికి యుద్ధానికి వెళ్ళిన రాజు ముందుగా యుద్ధంలో మరణించినట్లు వచ్చినవార్త తెలిసింది రాణికి. ఆమె ఎందులకో భయపడి రాత్రికి రాత్రి ఎవరికీ కనిపించకుండా వెళ్ళిపోయింది. క్రమక్రమంగా అనేక



పద్ధతులు మారినాయి. అక్కడ రాజవంశీయులు, రాజు, ఆయన కుమారులూ మరణించడంతో యోగానంద సాములవారే పాలించుతారని ప్రకటించారు. ఇద్దరు రణధీరులను అంగరక్షకులుగా యేర్పాటుచేసికొన్నాడు. ఆమె వెళ్ళి వెళ్ళి హేమవరంలోని యశోవర్ధనుని వద్దకు వెళ్ళింది. రాణి తన భర్త, కుమారులూ మరణించినవార్త చెప్పింది. అప్పుడా యశోవర్ధనుడు "వట్టిది అక్కా వట్టిది ! ఆ యుద్ధంలో నేనూ వున్నాను. మనకు విజయం చేకూరింది. చంద్రసేనుడు ఓటమికి అంగీకరించాడు కోటి వరహాలు యిచ్చి రాజీ చేసుకున్నాడు. నీ పెనిమిటినీ పిల్లలనూ రజితనగరంకు స్వయంగా పంపిన తదుపరే నేను తిరిగి వచ్చాను. రాణికి ఊరట కలిగింది. ఆ సమయంలో చంద్రసేనుడు వచ్చి రజితనగరంలో జరిగిన మార్పును విని యోగానందుడు రాజయినట్లుచెప్పాడు.

రాణి తన భర్త, కుమారులు బ్రతికివున్న వార్తవిని ఆనందించినది. అప్పుడే యోగానంద మహర్షి నిజరూపం ఊహించింది. అతను క్రూర స్వభావుడు అని తెల్సుకుంది. తమవారు యెంత బాధపడుతున్నారోననుకుంది.

"అమ్మాయీ ! నువ్వు భయపడకు, నా పరివారంను పంపి రాజును రాజకుమారులను వెతికించుతాను" అని ఓదార్చుతూ యశోవర్ధనుడు మహరాణిని తనవద్దకే వుండమని భటులను ఆ నిమిత్తంగా పంపాడు.

రాజు, రాజకుమారులు కొండ గుహలో బంధించబడి వున్నారు. అది తెల్సుకుని యశోవర్ధనుడు కొండగుహకు అడ్డుగావున్న బండను తప్పించి రాజుని రాజకుమారులను తమ నివాసానికి చేర్చాడు యశోవర్ధనుడు. ఆ వెంటనే బయల్దేరి వెళ్ళి ముందు చంద్రవర్ధనుని బంధించాడు. ఇందంతా విని యోగానందుడు పారిపోయాడు - ఇదీ జరిగిన కథ.

సుధాకరుడు మూడవ ప్రశ్నకు సమాధానం చిక్కడంతో వారి సహకారానికి ఆనందించి వారినీ తమనగరానికి రమ్మని ఆహ్వానించాడు ప్రయాణమై వెళ్ళాడు సుధాకరుడు.

జరిగనదంతా ధీమంతుడు మహారాజునకు తెలిపాడు సుధాకరుడు. ఆహ్వానితులు అందరూ వచ్చారు. వారికి జరిగింది వివరించి అందరినీ అతిథి భవనంలో వుంచాడు ధీమంత మహారాజు.




అతదుపరి సుధాకరుడు చింతామణి తల నరికే ప్రదేశానికి వెళ్ళాడు గంటమ్రోగించాడు. చింతామణి అతన్ని చూసి అదిరిపడింది. ??? సుధాకరుడు చాపటానికి సిద్ధమై వచ్చానని తలచి హటయోగిని వేడుకుంది. అతన్ని వదులుదామని, హట యోగి అంగీకరించక ఆగ్రహించాడు. ఆ వెంటనే చింతామణి వేదికమీదకు వచ్చింది. అతన్ని తిరిగి పొమ్మన్నది ! అతను వెళ్ళనన్నాడు ? "ముందు నువ్వు అడిగే ప్రశ్నలు అడుగు" అన్నాడు.

చింతామణి వరుసగా మూడు ప్రశ్నలూ చెప్పింది. ఆమె అప్పటికే 999 తలలు నరికింది. అందుకు బాధపడుతోంది. ఇంత మందిని ఎందుకు నరికించాడో సన్యాసి తెలుసా ? మహాకాళికి వెయ్యిమందిని బలిచేస్తే ఆదేవి ప్రత్యక్షమై ఆ సన్యాసికి కోరింది యిస్తుంది. ఆమాటవిన్న హటయోగి సుధాకరుని రక్షించ వీలుపడదని గట్టిగా చెప్పాడు. వచ్చిన వారందరికీ ధీమంతుడు తన అసహాయస్థితిని గురించి వివరించాడు.

చింతామణి తను అడిగే మూడు ప్రశ్నలూ అడిగింది - సుధాకరుడు జవాబు ఇచ్చాడు.

నీ మొదటి ప్రశ్నకు సమాధానం విను చింతామణీ ! ఇది జరిగింది యిలా నగరంలోనే జయసేన మహారాజును నమ్మించి అక్కడ స్వాములవారుగా నటించి పూజారి మరదలు వెంగళాంబకు మచ్చికపడి, మహామంత్రిని సంహరించి ప్రియురాలితో సహా సరిహద్దు రాష్ట్రానికి పారిపోయినాడు. అక్కడ తననే నమ్ముకొని వచ్చిన ఆమెను హత్యచేసింది ఎవరు ? మీ గురువుగారు హటయోగి ఇది నిజమని నిరూపించడానికి ప్రత్యక్ష సాక్షులుగా జయసేన గణపతి సింహుని వెంటతీసుకొచ్చాను" అని అన్నాడు. అనంతరం రెండవ ప్రశ్నకు నా సమాధానం యేమంటే ఇది జరిగింది కాంశ్యనగరంలో. మొదట ఒక రాజునకు రక్ష రేఖను యిచ్చి వశపర్చుకొన్నాడు. అనంతరం విషాదపురాధీశ్వరులను కుటుంబ సమేతంగా చరసాలలోవుంచి ఆ తదుపరి ఆరాజ దంపతులను కారాగారం నుండి తప్పించి, వెంట తీసుకువెళ్ళి దారిలో పెనిమిటిని తప్పించి



పారిపోవాలని ప్రయత్నించిన సాధువును భటులు బంధించి ధీమంత భూపాలుని ముందుంచుట

రాణి పొందుగోరి వంచింప ప్రయత్నించిన అనంతరం రజిత నగరంలోనూ రభసచేసి వచ్చినహటయోగి నీకుగురువే. ఆ రాజదంపతులైన కేదారగుప్తని రాణిరత్నప్రభలను మర్నాడేకల్సుకొన్నాడు. ఆసంబంధీకులు అయిన విజయశేఖర మహారాజు కేదారగుప్త మహారాజులు నాతో వచ్చారు. ఇక్కడనేవున్నారు అన్నాడు హటయోగి అతను చెప్తు న్నది వింటూ కంగారు పడు తున్నాను.

ఇంక నీ మూడో ప్రశ్నకు జవాబుమేమిటంటె ఇది జరిగింది రజితనగరంలో నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ అక్కడ స్థానం కల్పించుకున్నాడు. అక్కడ రాజు సహకారంతో నటరాజ దేవాలయం నిర్మించి యుద్ధంలో విజయం సాధించివస్తున్న తండ్రీకొడుకులను గుహలోబంధించిఓడిపోయినవానిసాయంను కోరి రాజైసింహాసనం ఆక్రమించిన యోగనందుడే గురువు హటయోగి. ఆ దంపతులు సుఖంగానే వున్నారు. వారిలోని హరిచందన చంద్రసేన మహారాజులు యిద్దరూ ఇక్కడేవున్నారు. యిది నీ మూడవ ప్రశ్ననకు జవాబు.


ఆయన అడిగిన ముడూ ప్రశ్నలకూ సరైన జవాబు యివ్వడంతో గుప్తయోగి భయపడ్డాడు. అక్కడినుండి తప్పించుకుని పారిపోవాలని ప్రయత్నించుతున్న సమయంలో ఆప్రాకారంచుట్టూ కావలివున్న రాజభటులు అతన్ని బంధించారు. లంచం యిస్తానన్నా వాళ్ళు వినలేదు. బెదిరించాడు. అయినా వారు పట్టించు కోలేదు.


తక్షణం ఆ సన్యాసిని నోటివున్న పల్లను మొత్తం వూడగొట్టించాడు రాజు ధీమాతో. తలను నున్నగా గొరిగించి మొహాన సున్నం బొట్టు పెట్టించి మెడ నిండా చెప్పుల దండలు వేయించాడు. చెప్పులు దండలు వేశారు. అతన్ని మరుద్వతీ నగర వీధుల్లో గాడిదమీద వూరేగించారు. వీధులో ఇళ్ళవాళ్ళు ఆ గుప్తయోగిని చీపురులతో కొట్టారు. ఆడవాళ్ళు చెప్పు దెబ్బలు కొట్టి అతన్ని బంధించి చంపాలని అన్నారు ఆవేశంతో.


మోసకారి గోప్తయోగిని చివరగా ఉరితీశాడు రాజు.


అనంతరం సుధాకరుడు చింతామణిలకు అతివైభవంగా వివాహం జరిగింది.

# మా ప్రచురణలు






























































VASUNDHARA PUBLICATIONS

## వసుంధర పబ్లికేషన్స్

# 30-6-8/1, అనపర్తివారి వీధి,
దుర్గా అగ్రహారం, విజయవాడ - 2.
ఫోన్ : 0866-2431834, సెల్ : 9848171785